

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 301 పేజీలు: 8+4 వెల: 6.50

ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా హైకోర్టు తిరస్కృతి 5

అమెరికా ఉద్యోగుల్లో ఎలాన్‌మస్క్ గుబులు

ప్రపంచవ్యాప్తంగా

15 లక్షల మంది మృత్యువాత

భారత్‌లో వాయుకాలుష్యం తీవ్రరూపం

ది లాన్సెట్ జర్నల్ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్28: వాయు కాలుష్యం ప్రపంచానికి పెనుముప్పుగా పరిణమించింది. వేగంగా పుంజుకుంటున్న పారిశ్రామికీకరణతో పాటు కార్చిచ్చు కూడా గాలి కాలుష్యానికి కారణమవుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వందల ఎకరాల్లో అడవులు దహనం అవుతుండటంతో పాటు పంట వ్యర్థాలను తగులబెట్టడంతో గాలి నాణ్యత క్షీణిస్తుంది. దీని కారణంగా ఏటా 15 లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే ఇది >>2

లోక్‌సభలో ప్రమాణం చేసిన వయనాడ్ ఎంపి

ప్రియాంక గాంధీ వాద్రా అనునేను..

న్యూఢిల్లీ, నవంబరు 28: గాంధీకుటుంబంనుంచి మూడో వ్యక్తిగా వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా గురువారం లోకసభలో ప్రమాణం చేసారు. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసిన ప్రియాంక తన సోదరుడు గతంలో సాధించిన మెజార్టీనిసైతం >>2

టెన్త్ పరీక్షల్లో గ్రేడింగ్‌కు స్వస్తి

పరీక్షలకు పూర్తిగా 100 మార్కులు

ఇంటర్నల్ తొలగింపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పదో తరగతి పరీక్షల విధానంలో మార్కులను తీసుకొస్తూన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకపై పదో తరగతి వార్షిక పరీక్షలను 100 మార్కులకు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో కొనసాగుతున్న 20 ఇంటర్నల్ మార్కుల విధానాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన మెమోను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం జారీ చేశారు. ఇప్పటి వరకు 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో 80 మార్కులకు ఫైనల్ పరీక్ష లను, 20 ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగుతూ వస్తోంది. సీసీఈ విధానంలో భాగంగా ఈ విధానాన్ని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 2014-15 విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా 80 మార్కులు రాత పరీక్షలకి మరో 20 మార్కుల్ విద్యార్థులకి నిర్వహించే ఫార్మేటివ్ అసెస్‌మెంట్(ఎఫ్‌ఏ) విధానంలో నిర్వహించే వారు. దాంతో విద్యార్థి రాత పరీక్షలో 80 మార్కులకిగానూ సాధించిన >>2

గురువారం రాంచిలో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తున్న హేమంత్ సోరెన్

జార్ఖండ్ సిఎంగా సోరెన్ ప్రమాణం

అట్టహాసంగా జరిగిన సభకు ఖర్గే, రాహుల్, మమత సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరు 2

ఇక మెరుగైన 'మీల్'

ఫుడ్ చెకింగ్ కోసం ప్రత్యేక టీమ్‌లు

ఆహారం నాణ్యత పరీక్షించాకే విద్యార్థులకు వడ్డన

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిపుణుల కమిటీలు

స్కూళ్లు, గురుకులాల విద్యార్థులకు రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులకు పెట్టే ఫుడ్ క్వాలిటీ విషయంపై హైదరాబాద్‌లోని పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయంలో విద్యా కమిషన్ ప్రత్యేక సమీక్షను నిర్వహించింది. విద్యా కమిషన్ చైర్మన్ ఆధ్యక్షతన కమిటీ సభ్యులు, అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఇకపై ప్రత్యేక కమిటీలు, మానిటరింగ్ టీమ్‌లు, విద్యార్థులకు ఏ పూటకాపూట ఎలాంటి ఆహారం అందిస్తున్నారో పరీక్షించనున్నారు. బియ్యం, కూరగాయలు, పప్పులు, కారం, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వంటివి శుభ్రంగా ఉన్నాయా? లేదా? అనేది నిర్ధారించుకున్నాకే వంటలు మొదలుపెట్టేలా ప్లాన్ చేయాలని సూచించారు. ఫుడ్ చెకింగ్ కోసం ప్రత్యేకంగా ఆన్లైన్ ఆప్ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. దీని ద్వారా ఏ పూటకాపూట కూరగాయలు, ఇతర ఫుడ్ ఐటమ్స్ ఫొటోలు స్కూళ్లు, గురుకులాల ద్వారా అప్లోడ్ చేయనున్నారు. ఆప్ అందుబాటులోకి వచ్చేవరకు వాట్సాప్ గ్రూపుల ద్వారా ఫొటోలను పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. మిడ్ డే మీల్స్ లో క్వాలిటీ పెంచేందుకు జిల్లా స్థాయిలోనే కలెక్టర్ అధ్యక్షన కమిటీలు వేయనున్నారు. జిల్లా కలెక్టర్ చైర్పర్స్‌గా డీఈవోతోపాటు వివిధ సంక్షేమ శాఖలకు చెందిన డీడీలు, సివిల్ సప్లై అధికారులు, ఐసీడీఎస్ ఆఫీసర్, డీఎంఅండ్‌హెచ్‌వో కమిటీలో సభ్యులుగా ఉంటారు. స్కూల్, గురుకులాల లెవల్ లో ఉండే పేరెంట్స్ కమిటీలు, టీచర్ల కమిటీలతో నిత్యం సమావేశమవుతారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ.... 2011లో అప్పటి ప్రభుత్వం మిడ్ డే మీల్స్ స్కీమ్ అమలు కోసం >>2

సిఎం ఆగ్రహం

ఫుడ్ పాయిజనింగ్ బాధ్యులపై కఠిన చర్యలు

విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు28: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై >>2

షాక్

సచివాలయ ఉద్యోగులపై ఆంక్షలు

సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, ఛార్జింగ్‌కు పరిమితి

మంత్రులు, అధికారుల విదేశ పర్యటనలు రద్దు

ఆఫీసు ఖర్చులపై నియంత్రణ

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: తెలంగాణ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర సర్కార్ ఊహించని షాక్ తగిలింది. సచివాలయంలో అధికారుల వ్యక్తిగత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఉపయోగించడంపై పరిమితులు విధించడంతో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు అవాక్కయ్యారు. రాష్ట్ర >>2

మంత్రి సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు

నాగార్జున కేసు:

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు28: రాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు గురువారం సమన్లు జారీచేసింది. టాలీవుడ్ హీరో నాగార్జున వేసిన పరువునష్టం కేసులో మంత్రి సురేఖకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసు విచారణను నాంపల్లి కోర్టు డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. డిసెంబర్ 12న జరిగే విచారణకు హాజరు కావాలని మంత్రి సురేఖను కోర్టు ఆదేశించింది. అక్కినేని నాగార్జున ఫ్యామిలీపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ >>2

రైతును రాజు చేయడమే లక్ష్యం

సేంద్రియానికి సాంకేతికతను జోడిస్తాం..

రాష్ట్ర వ్యాప్తంగా పామాయిల్ సాగుచేయాలి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్ వద్ద రైతు సదస్సు ప్రారంభం

మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో గురువారం రైతు సదస్సు ప్రారంభిస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహా తదితరులు

మహబూబ్‌నగర్ బ్యూరో, భూత్పూర్, నవంబరు 28, ప్రభాతవార్త: రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రానున్న నాలుగు సంవత్సరాలలో రైతుల కోసం ప్రభుత్వం అనుకున్న పనులన్నీ చేసి రైతులతో శభాష్ అనిపించుకుంటుంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. గురువారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శనను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా, రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ఆహార పదార్థాల ప్రదర్శనపై 117స్టాళ్లు, ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంతోపాటు, సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వ్యవసాయ మెలకువలను అందించడానికి మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. అదృష్టం కొద్దీ పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, ఈ జిల్లాను వలసల జిల్లా కాకుండా వలసలు వచ్చే జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. రాబోయే 4 సంవత్సరాల్లో ప్రభుత్వం రూపొందిస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ 117 స్టాళ్ళతో ఏర్పాటుచేసిన ఇంత గొప్ప రైతు సదస్సు ను ఇప్పటి వరకు తాను చూడలేదని అన్నారు. 2003-2004 ప్రాంతంలో వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తి చేయడం వల్ల వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 70 వేల కోట్లు కంటే తక్కువ రుణభారం ఉండేదని,గడచిన పది సంవత్సరాల కాలంలో ఏకంగా 8 లక్షల కోట్లు అప్పు చేసి ప్రభుత్వం అప్పజెప్పిందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు గడచిన పది నెలల్లో సుమారు 60000 కోట్లు వడ్డీ కిందనే చెల్లించడం జరిగిందన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి, వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

ఇథనాల్ వెనుక రాజకీయ కుట్ర

ఆ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చిందే బిఆర్ఎస్

శైలజ కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి సీతక్క

హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరుగుతున్న ఘటనల వెనుక రాజకీయ కుట్రలు దాగి ఉందని మంత్రి సీతక్క అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని, త్వరలో కుట్రలు అన్ని బయట పెడతామన్నారు. మేము చేసి ప్రగతి మీద సంబురాలు చేస్తున్నాం, వాళ్ళ లెక్క మేకలు కోసి అలాయ్, బలాయ్ చేయడం లేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, జిల్లా దిలావర్‌పూర్‌లో 2022లోనే ఇథనాల్ ఫ్యాక్టరీకి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు మేము ధర్నాలు కూడా చేశామన్నారు. ఇప్పుడు మా ప్రభుత్వాన్ని బాధనం చేస్తున్నారు పర్మిషన్ ఇచ్చింది కేసిఆర్, కేటీఆర్. ఎవరు పర్మిషన్ ఇచ్చారు అనేది అక్కడికి వెళ్లి అడుగుదాం రా...మంత్రిగా కెటిఆర్ ఉండి గ్రామ సభ పెట్టకుండా అనుమతి ఇచ్చారు. కెసిఆర్ సంతకంతో పర్మిషన్ ఇచ్చారని, గ్రామసభ నిర్వహించకుండా అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. త్వరలోనే కెసిఆర్ సంతకాలతో ఉన్న ఆధారాలు అన్ని బయట పెడతామన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ముందు ఉంచి చర్చ పెడతామని అన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతికి బిజెపి మద్దతు తెలిపిందని, ఇథనాల్ కంపెనీ డైరెక్టర్లుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ కొడుకు, తలసాని వియ్యంకుడు పుట్టా సుధాకర్ కొడుకు ఉన్నారని అన్నారు. కెటిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే దిలావర్‌పూర్ రావాలన్నారు. నేను కూడా అక్కడికి వస్తా ఎవరు పెర్మిషన్ ఇచ్చారో తెలుద్దాం అన్నారు. ఇప్పటికైన కెటిఆర్ తప్పును ఒప్పుకో అన్నారు. మేము ఎక్కడ కంపెనీలు పెట్టిన గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ లలో రాత్రికి రాత్రి రైతులను ఊర్లు ఖాళీ చేయించారు...మేము అలా చేయడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చనిపోయిన >>2

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు స్టిక్కర్లు

ప్రజాప్రతినిధుల 'వేషం'లో తిరుగుతున్న వేలాది మంది

రాష్ట్రంలో ఐదువేలు పైగా వివిపి స్టిక్కర్లు.. గడువు ముగిసినా వాడకంలోనే..

అనధికారికంగా వినియోగిస్తే కఠిన చర్యలు: జెటిసి రమేష్

అంతా 'వివిపి'లే!

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలకు తెలంగాణ రవాణా శాఖ సిద్ధమైంది. ఇప్పటి వరకు కేవలం జరిమానాలతోనే సరిపెడుతున్న ఆ శాఖ అధికారులు ఇకపై వాహన యజమానులపై కేసులు నమోదు చేయనున్నారు. క్రిమినల్ కేసులు సైతం నమోదు చేసి కటకటాల్లోకి పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే వాహనాలపై అనధికారిక స్టిక్కర్లు ఉంటే ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో యజమానులను కటకటాల్లోకి పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఆన్ డ్యూటీ ప్రజాప్రతినిధుల వాహనాలంటూ స్టిక్కర్లు, సైరన్లు అమర్చుకున్న కార్లు, ఇతర వాహనాలు వందల సంఖ్యలో రోడ్ల పైకి వస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అనధికారిక స్టిక్కర్లు పెట్టుకుని ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించడమే కాకుండా ఇతర కార్యకలాపాలకు కూడా పాల్పడుతున్నట్లు గుర్తించిన రవాణా శాఖ అధికారులు అలాంటి వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎమ్మెల్యే ఆన్ డ్యూటీ, ఆన్ గవర్నమెంట్ డ్యూటీ, వివిపి అంటూ స్టిక్కర్ ఉంటే ఎంవీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటారు. గతంలో కొంత మంది వాహన యజమానులు ప్రభుత్వ ఉద్యోగులకు కార్లను అద్దెకు పెట్టి ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని స్టిక్కర్లు అతికించగా, ప్రస్తుతం వారికోసం ఆ వాహనాన్ని ఉపయోగించకపోయినా అదే స్టిక్కర్‌ను వినియోగిస్తూ కార్లు నడుపుతున్నట్లు రవాణా శాఖ అధికారులు గుర్తించారు. తాజాగా, హైదరాబాద్‌లోని >>2

ఆ 'ముగ్గురి'కి ఢిల్లీ పిలుపు

'మహా' సిఎం పేరు నేడు ప్రకటించే అవకాశం

ముంబయి, నవంబరు 28: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకూటమి అప్రతిహతంగా విజయం సాధించినప్పటికీ ముఖ్యమంత్రి అభ్యర్థిపై నెలకొన్న పీటముడి ఇప్పటికీ వీడలేదు. హైకమాండ్‌చేతిలో ఉన్న అభ్యర్థిపేరు నేడో రేపో అన్నట్లు ఊరిస్తున్నారు. బిజెపి హైకమాండ్‌ను కలిసిన ఫడ్నవిస్, ఏక్‌నాథ్‌షిండేలు హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన తర్వాత సీఎం పదవిపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఢిల్లీనుంచి వచ్చిన షిండే తాను ప్రధానిమోడీ, అమిత్‌షాల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పడంతో ఇక దేవేంద్ర ఫడ్నవిస్ >>7

గురువారం పార్లమెంటు సభ్యురాలిగా ప్రమాణం చేసేందుకు రాహుల్‌గాంధీతో కలిసి వస్తున్న ప్రియాంక

ప్రియాంకగాంధీ వాద్రా అననేను..

>> అధిగమించి వాయనాడు ఎంపిగా గెలిచారు. 4.11 లక్షల ఓట్ల మెజార్టీతో ఆమె తన సమీప సిపిఐ అభ్యర్థి సత్యన్ మోకేరిపై గెలిచి వాయనాడు ఎంపిగా తొలిసారి లోక్‌సభలోకి అడుగుపెట్టారు. లోక్‌సభ ఖాళీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన ఎంపిలచేత స్పీకర్‌ఓం బిర్లా గురువారం ప్రమాణం చేయించారు. కేరళ సాంప్రదాయబద్ధం అయిన ధవళవర్ణంతెల్ల చీరెను ధరించి ప్రియాక ప్రమాణంచేసారు. ప్రమాణం చేస్తున్న సమయంలో ఒకచేత్తో రాజ్యాంగం పుస్తకాన్ని చేతపట్టుకుని మరీ ప్రమాణ పత్రం చదివారు. అనంతరం స్పీకర్‌కు నమస్కరించి లోక్‌సభ సెక్రటరీ జనరల్‌వద్దకువెళ్లి ప్రమాణపత్రంపై సంతకంచేసి కాపీతీసుకుని తన సీటువద్దకువెళ్లారు. వెళుతూనే అక్కడ ఉన్న పెద్దలందరి అభినందనలకు ప్రతినమస్కారంచేస్తూ తన సీటువద్దకు వెళ్లారు. అలాగే మహారాష్ట్ర నాందేడ్ స్థానంలో గెలిచిన కాంగ్రెస్ ఎంపి రవీంద్రచావన్‌చేత కూడా స్పీకర్ ప్రమాణంచేసారు. ఆయన మరాఠిలో భగవంతునిపేరిట ప్రమాణంచేసారు. తన తండ్రి వసంతరావు చవాన్ మృతితో ఏర్పడిన ఖాళీని రవీంద్ర చవాన్ భర్తీచేసారు. కాగాప్రియాంక ప్రత్యక్షరాజకీయాల్లోకి 2019లో వచ్చినప్పటికీ చట్టసభలకుపోటీచేయలేదు. కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శిగా నియమితులయిన ఐదేళ్ల తర్వాత ప్రియాంక ప్రజలప్రతినిధిగా లోక్‌సభలోప్రవేశించారు. పార్టీకష్టకాలంలో ఉన్న సమయంలో ప్రియాంక వాయనాడు ఎంపిగా ఎన్నికయ్యారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి నుంచి తేరుకోలేని కాంగ్రెస్‌కు ప్రియాంక విజయం కొంత ధీమా ఇచ్చింది. ఇపుడు గాంధీకుటుంబంలో క్రియాశీలకంగా ఉన్న ఈ ముగ్గురు ఆధ్వర్యంలో పార్టీ మళ్లీట్రాక్‌పైకి వస్తుందని అందరూ విశ్వసిస్తున్నారు. తననాయనమ్మ ఇందిరాగాంధీని పోలికలు అచ్చుగుద్దినట్లు ఉన్న ప్రియాంక పార్టీ విజయంకోసం నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. తన తల్లి, సోదరుడు రాహుల్‌లకోసం ఎన్నికల్లో విస్తృత ప్రచారంచేసారు. అంతకుముందురోజే వాయనాడు ఎన్నికల అధికారులు ఆమెకు ఎంపిగా ఎన్నికైన ధృవపత్రం అందచేసారు.

టెన్త్ పరీక్షల్లో గ్రేడింగ్‌కు స్వస్తి

>> మార్కులకి 20 ఇంటర్నల్ మార్కులకి గానూ విద్యార్థికి అధ్యాపకుడు వేసిన మార్కులను కలిపి 100 మార్కులకి జత చేసి.. ఫైనల్ రిజల్ట్స్‌లో కమ్యూలేటీవ్ గ్రేడ్ పాయింట్ యావరేజ్(సీజీపీఏ) పేరుతో గ్రేడింగ్‌ను ఇచ్చే వారు. ఇకపై అలా కాకుండా విద్యార్థులకి నేరుగా 100 మార్కులకే వార్షిక పరీక్షలను నిర్వహించి గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి.. మార్కులనే ఇవ్వనున్నారు. ఈ విద్యా సంవత్సరం 2024-25 నుంచే ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు ఉత్తర్వులో స్పష్టం చేశారు.

నూతన విధానంపై జీహెచ్ఎంఏ హర్షంః

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల్లో తీసుకొచ్చిన సంస్కరణలను తెలంగాణ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం స్వాగతించింది. క్లిష్టమైన గ్రేడింగ్ విధానాన్ని తొలగించడం, విద్యార్థులపై విపరీతమైన భారంగా మారిన వ్రాతపని ఇంటర్నల్ అసెస్మెంట్ లను వార్షిక పరీక్షల మార్కుల కోసం పరిగణలోకి తీసుకోకపోవడం ఈ రెండు అంశాలు విద్యార్థులకు మేలు చేసేవేనని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ రాజభాను చంద్రప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానం మూలంగా ఉపాధ్యాయులకు కూడా కొంత బోధన పైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశం దొరుకుతుందన్నారు. మిగిలిన తరగతులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మృత్యువాత

>> ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ది లాన్సెట్ జర్నల్ చేసిన తాజా అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అంతర్జాతీయ పరిశోధకుల బృందం తెలిపిన వివరాల ప్రకారం అడవిలో చెలరేగే మంటలతో పాటు వ్యవసాయ భూమిలో పంట కోతలను తగులబెట్టడంతో గాలి కాలుష్యం ఎక్కువగా సంభవిస్తుంది. ఈ వాయు కాలుష్యం కారణంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా 15 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2000, 2019 మధ్య ఈ కార్చిచ్చు గాలి కాలుష్యంతో ఏటా 4,50,000 మంది గుండెజబ్బులతో, శ్వాస సంబంధిత సమస్యలతో మరో 2,20,000 మంది మృత్యువాతపడ్డారు. అయితే ఈ మరణాల్లో 90 శాతం పేద, మధ్యతరహా ఆదాయం ఉండే దేశాల్లోనే చోటుచేసుకుంటున్నాయి. ఒక్క ఆఫ్రికాలోనే 40%మరణాలు నమోదయ్యాయి. చైనా, కాంగో, భారత్, ఇండోనేషియా, నైజీరియాలలో అత్యధిక మరణాలు సంభవించిన దేశాలు. రానున్న రోజుల్లో ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మరణాల సంఖ్యను తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

కోర్టు సమన్లు

>> అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ అగ్ర నటి సమంతతో పాటు, అక్కినేని కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీలో దూమారం రేపాయి.అయితే కొండా చేసిన వ్యాఖ్యలకు గాను హీరో నాగార్జున పరువునష్టం దావా వేశారు.తన కుటుంబపరువుకు భంగం కలిగించారని.. తమ కుంటుంబ సభ్యుల గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆమె వ్యాఖ్యలు చేశారంటూ పిటిషన్ దాఖలు చేశారు. మంత్రి కొండాసురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టును ఆశ్రయించారు.

నేడు సిఎం రేవంత్ ఢిల్లీకి పయనం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్, నవంబరు28: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. శుక్రవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ హస్తినకు బయల్దేరనున్నారు. కాగా, ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు హాజరుకానుండగా.. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా హాజరుకానున్నారు.

షాక్

>> ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇటీవల జారీ చేసిన కొన్ని వినూత్న ఉత్తర్వులు ఇప్పుడు సచివాలయంలో హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా, సెక్రటేరియట్‌లో అధికారుల వ్యక్తిగత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఉపయోగించడంపై పరిమితులు విధించడంతో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అలాగే ఇవి మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఉన్నతాధికారులు మంత్రులు విదేశీ పర్యటనలను కూడా నిలిపివేయాలని సీఎస్ నిర్ణయించారు. రాష్ట్ర ఖజానాపై భారం తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఫీసు ఖర్చులు తగ్గించడం, కొత్త ఫర్నిచర్ కొనుగోలు పై కూడా ఆంక్షలు విధించారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాల కొనుగోళ్లపై కూడా తాత్కాలిక నిషేధం విధించారు. నూతన వాహనాల కొనుగోళ్లకు సంబంధించి వచ్చిన ప్రతిపాదనలను తిరస్కరించాలని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఇదిలా ఉంటే, అధికారుల వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాలను కార్యాలయంలో చార్జింగ్ చేయడంపై కూడా సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. దీనిని ప్రభుత్వ వనరుల వినియోగం తగ్గించాలని చార్జింగ్‌పై కూడా ఉత్తర్వులు ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయాలు ఇప్పుడు సచివాలయంలో చర్చనీయాంశంగా మారాయి. అనేక మంది అధికారులు, ఉద్యోగులు ఈ నిర్ణయాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ వినియోగం లేకుండా పనులు ఎలా చేస్తాం? అనే ప్రశ్నతో చాలా మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, వ్యక్తిగత ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లను చార్జింగ్‌పై ఆంక్షలు ఎలా అమలు చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సిఎం ఆగ్రహం

>> ముఖ్యమంత్రి రేవంత్ గురువారం సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.... వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇక మెరుగైన 'మీల్'

>> రాష్ట్ర, మండల, జిల్లా స్థాయి కమిటీలను నియమించింది. ఈ కమిటీల విధివిధానాలపై అప్పట్లో రిలీజ్ చేసిన జీవో 21లో స్పష్టంగా పేర్కొన్నది. 13 ఏండ్ల కింద ఇచ్చిన జీవో కావడంతో.. ప్రస్తుతం మారిన పరిస్థితులకు తగ్గట్టుగా కొత్త అంశాలను చేర్చి.. త్వరలోనే స్టీరింగ్ కమ్ మానిటరింగ్ కమిటీలను వేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రతినిధులనూ మిడ్ డే మీల్స్ స్కీమ్ అమలులో భాగస్వాములను చేసేలా కొత్త గైడ్ లైన్స్ తయారుచేయాలని నిర్ణయించింది. అదే సమయంలో స్కూళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఇక నుంచి రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు చేయనున్నారు. వారిలో ఎవరికైనా ఇమ్యూనిటీ తక్కువగా ఉందని తేలితే, వారికి మిడ్ డే మీల్స్ తో పాటు ఇతర సప్లిమెంటరీ క్వాలిటీ ఫుడ్ అందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. వారిని ఇతర విద్యార్థుల మాదిరిగా నార్మల్ చేసేంత వరకూ ఈ విధానాన్ని అమలు చేయాలని సమీక్షలో నిర్ణయించారు. కాగా తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించనుంది. ఈ నెల 28 నుండి డిసెంబర్ 7 వరకు అన్ని జిల్లాలలో వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ విద్యా సంస్థలను తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలో కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, వెంకటేష్, జ్యోత్స్న ఈ పర్యటనలో పాల్గొంటారు. ఈ పర్యటన విజవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు కమిషన్ బృందానికి వారి పర్యటనకు అవసరమైన లాజిస్టిక్స్, భద్రతను అందించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఆదేశించారు.

మధ్యాహ్న భోజన ధరల పెంపు.. ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధాన మంత్రి(పీఎం) పోషణ్ పథకం కింద మధ్యాహ్న భోజనం వంట ధరలను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు వంట ఏజెన్సీ/ మహిళలు 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో విద్యార్థికి రూ.5.45 చొప్పున చెల్లిస్తుండగా.. దాన్ని రూ.6.19కి పెంచారు. అలాగే 6 నుంచి 8 తరగతుల పిల్లలకు రూ.8.17 చెల్లిస్తుండగా దానిని కాస్త రూ.9.29కు పెంచారు. కొత్త ధరలు డిసెంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఒక్కో విద్యార్థికయ్యే ఖర్చులో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరిస్తున్న విషయం తెలిసిందే. కేంద్రం ఉత్తర్వులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 9, 10 తరగతుల విద్యార్థులకి కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే.

గురువారం న్యూఢిల్లీలో మీడియాతో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా

అంతా 'విఐపి'లే!

>> సంతోష్‌నగర్ పరిధిలో ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఉన్న ఓ ఖరీదైన కారును తనిఖీ చేయగా కారులోపల సైరన్ కూడా ఉన్నట్లు గుర్తించారు.అయితే, తనిఖీ చేసినప్పుడు కారులో ఎమ్మెల్యే కానీ, ఆయన కుటుంబ సభ్యులు కానీ ఎవరూ లేకపోవడంతో డ్రైవర్‌ను ఆరా తీయగా, వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారుగా తేలింది. వాహనానికి ఎమ్మెల్యే స్టిక్కర్‌ను అతికించడమే కాకుండా అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ కూడా ఉండటంతో వాహన యజమానిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలాంటి వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించిన రవాణా శాఖ అధికారులు అనధికారికంగా స్టిక్కర్లు పెట్టుకున్నట్లుగా గుర్తిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటి వరకు అనధికారిక స్టిక్కర్లు వేసి నడిపిస్తున్న వాహనాలపై జరిమానాలు విధించడంతో పాటు సాధారణమైన కేసులు బుక్ చేసిన రవాణా శాఖ అధకారులు ఇకపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, చాలా మంది పొలిటికల్ లీడర్లు అనధికారికంగా సైరన్, రెడ్, బ్లూ లైట్లు, విఐపి స్టిక్కర్లు వేసుకుని తిరుగుతున్నారు. పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్య కారణంగా గ్రీన్ చానల్ అవసరం లేదనీ, సీఎం రేవంత్ రెడ్డి సైతం పలుమార్లు స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రస్తుతం 88 లక్షల వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. ప్రతీ రోజు అన్నీ కలిపి దాదాపు 1500 వాహనాలు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. కాగా, పార్లమెంట్ స్థాయిలో ఎంపీ, రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏటా విఐపి స్టిక్కర్లు ఇస్తారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అయితే ఒక్కో సభ్యుడికి మూడేసి స్టిక్కర్లు అందజేస్తారు. ఏదైనా కారణంతో ఆ స్టిక్కర్లు పాడైతే వాటి స్థానంలో కొత్తవి అందజేస్తారు. ఈ విఐపి స్టిక్కర్లు వేసుకున్న వాహనాలు ప్రత్యేక హోదాగా పరిగణిస్తారు. అంతేకాకుండా టోల్ గేట్ల దగ్గర సమయం వృధా కాకుండా డబ్బులు చెల్లించకుండా వెళ్లే వీలు ఉంటుంది. ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఒకటో తేదిన ఏడాది కాల పరిమితితో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వం ఈ స్టిక్కర్లను పంపిణీ చేస్తుంది. తెలంగాణవ్యాప్తంగా ప్రస్తుతం 5 వేలకు పైగా స్టిక్కర్లు వినియోగంలో ఉన్నాయని సమాచారం కానీ, ప్రజా ప్రతినిధులు అంత సంఖ్యలో లేరు. దీంతో విఐపి స్టిక్కర్లు ఏ స్థాయిలో దుర్వినియోగం అవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అందజేసే స్టిక్కర్ల గడువు తేదీ ముగిసిన వెంటనే దాన్ని తొలగించి కొత్తవి తొలగించాలని అధికారులు గతంలో నిర్ణయించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ప్రజాప్రతినిధులకు ఇచ్చిన స్టిక్కర్లు తిరిగి ఇస్తేనే కొత్తవి ఇవ్వాలనే నిబంధన తీసుకు రావాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో విఐపి స్టిక్కర్ల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

అనధికారికంగా వాహనాలకు విఐటి స్టిక్కర్లు వేస్తే కఠిన చర్యలు : జెటిసి రమేశ్

నిబంధనలకు విరుద్ధంగా ప్రజాప్రతినిధులు కాని వారు వాహనాలకు విఐపి స్టిక్కర్లు వేయడం రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధమని జెటిసి రమేశ్ తెలిపారు. అలాగే, గ్రీన్, రెడ్, బ్లూ లైట్లను వినియోగించేందుకు ఎలాంటి అనుమతి లేదని రవాణా శాఖ జెటిసి రమేశ్ స్పష్టం చేశారు. గతంలో విఐపిల వాహనాలకు వారి స్థాయిని బట్టి విఐతీ లైట్లు వినియోగించుకునేందుకు అనుమతి ఉండేదనీ, అయితే ప్రస్తుతం అలాంటి వెసులుబాటు లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విఐపి స్టిక్కర్లను వినియోగించే వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రమేశ్ తెలిపారు.

వారం - వర్జ్యం

తేది : 29-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
త్రయోదశి ఉ.8.40
స్వాతి ఉ.10.17
వర్జ్యం సా.4.25-6.10
దు.ఉ.8.42-9.27, 2) మ.12.26-1.11
శుభసమయం: ఉ.9.30-10.15, సా.6.20-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

వారాఫలం

మేషం : ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. రాజకీయ నాయకులతో స్నేహాలు మరింతగా బలపడతాయి.

వృషభం : దేవాలయ సందర్శనం చేసుకుంటారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు బోటుచేసుకుంటాయి.

మిథునం: గృహం లేక గృహోపకరణాల మరమ్మత్తులను సాగిస్తారు. సకుటుంబంగా శుభకార్యాలలో పాల్గొంటారు.

కర్కాటకం: మీ మాటను అందరూ గౌరవిస్తారు. అయితే ఒక వర్గంతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి.

సింహం: న్యాయనిపుణులతో సలహాలను, సంప్రదింపులను సాగిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది.

కన్య : వాహనం కొనుగోలు సూచన. కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాసను కనబరుస్తారు.

తుల : డాక్యుమెంట్స్‌లో జరిగే మార్పులు మీకు అనుకూలంగా పరిణమిస్తాయి. బంధువుల కలయిక.

వృశ్చికం: గతంలో ఆగిన నిర్మాణపు పనులు ప్రారంభిస్తారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పలన లబ్ధిపొందుతారు.

ధనుస్సు: తనఖాలు, మొండిబాకీలు వంటి ఆర్థిక అంశాలపైన దృష్టిని సారిస్తారు. శుభవార్తలు వింటారు.

మకరం: కొంతపురోభివృద్ధిని కనబరుస్తారు. సంతానంలో వచ్చే మంచి మార్పులు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

కుంభం : వరవతిని, వలుకుబడి ఉపయోగించి పనులు చక్కదిద్దుకుంటారు. వ్యాపారాలు లాభిస్తాయి.

మీనం : నడుపుతున్న వ్యాపారాలకు అనుబంధ సంస్థలను స్థాపించాలనే ఉన్నతమైన ఆలోచనలు చోటుచేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

జార్ఖండ్ సిఎంగా సోరెన్ ప్రమాణం

అట్టహాసంగా జరిగిన సభకు ఖర్గే, రాహుల్, మమత సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరు

రాంచి, నవంబరు 28: జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా నాలుగోసారి హేమంత్‌సోరెన్ గురువారం ప్రమాణంచేసారు. రాష్ట్రగవర్నర్ సంతోష్ గాంగ్వార్ ముఖ్యమంత్రిగా సోరెన్‌చేత ప్రమాణం చేయించారు. రాంచిలోని మొరాబాది గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన ఈకార్యక్రమంలో ఇండియా కూటమి నేతలందరూ హాజరయ్యారు. ప్రమాణస్వీకారానికి ముందు జార్ఖండ్‌ముక్తిమోర్చా వ్యవస్థాపకుడు మాజీ సీఎం తన తండ్రి అయిన శిబుసోరెన్ ఆశీస్సులు తీసుకున్నారు. బర్హైత్‌స్థానంనుంచి తన సమీప ప్రత్యర్థి గామ్లియేల్ హెంబ్రోమ్‌పై 39,791 ఓట్ల మెజారిటతో ఆయన గెలిచిన సంగతి తెలిసిందే. ఇటీవల రెండు విడతలుగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో జెఎంఎం కూటమి భారీ విజయం సాధించింది. 81 స్థానాలున్న అసెంబ్లీలో 56 స్థానాలను గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి 24 నియోజకవర్గాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇదిలా ఉంటే గురువారం కేవలం హేమంత్‌సోరెన్ ఒక్కరే ప్రమాణంచేసారు. అసెంబ్లీలో బల నిరూపణ తర్వాత కేబినెట్‌కూర్పు ఉంటుందని వెల్లడి అయింది. ఈ కార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఇండియాకూటమి నాయకుడు రాహుల్‌గాంధీ, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ఆయనసతీమణి సునీతా కేజ్రీవాల్, పంజాబ్‌సిఎం భగవంత్ మాన్,ఆర్జేడిఅధినేత తేజస్వియాదవ్, సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్, సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ ఇతర ఇండియా కూటమి నాయకులందరూ హాజరయ్యారు.

రాజకీయ కుట్ర

>> ఎవ్వరి దగ్గరికి మీరు పోలేదన్నారు. వాంకిడిలో అమ్మాయి చనిపోవడం దురదృష్టకరం అన్నారు.ఫుడ్ పాయిజన్ ఘటన మీద ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహా, ఇతర మంత్రులు శైలజను పరామర్శించారు మా ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా నిలిచిందిఆ విద్యార్థికి 25 రోజులు చికిత్స అందించాం,
15 లక్షలు వైద్య ఖర్చులు చేశాముబీఆర్ఎస్ హయాంలో ఎన్నో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని, విద్యార్థుల మరణాలకు సంబంధించి ఇవే ఆధారాలు అంటూ బీఆర్ఎస్ హయాంలో మరణించిన విద్యార్థుల జాబితాను మీడియా విడుదల చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22	SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 756727	1st Prize Rs.100000/- 160709
2nd Prize Rs.7000/- 38939	2nd Prize Rs.7000/- 13981
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
01280 07588 10743 11167 16799	05213 05401 20727 30044 41311
22426 36112 45009 56348 82591	54560 68887 84058 94078 97935
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0812 1087 4002 5253 6220	2029 3144 4216 4704 6143
6307 7409 8745 8844 9157	6363 7087 7979 8809 9290
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0023 0385 0537 0664 2719	0153 0343 1388 1706 2861
5474 5980 6121 6850 7995	3987 4438 7372 8145 8723
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0014 1897 3406 5734 7484 8471	0117 2503 4254 5745 7477 8951
0172 2053 3599 5757 7503 8695	0165 2555 4388 5931 7488 8952
0333 2202 3652 5842 7695 8750	0207 2937 4464 6083 7549 9246
0519 2276 3726 6012 7714 8858	0357 2972 4651 6157 7624 9252
0578 2491 3883 6113 7783 9023	0387 2998 4658 6355 7649 9256
0771 2505 4021 6215 7894 9150	0401 3127 4664 6385 7662 9264
0860 2506 4209 6228 7911 9221	0586 3252 4767 6691 7783 9269
1101 2535 4278 6303 7933 9229	0712 3413 4782 6761 7798 9271
1356 2553 4380 6320 8051 9277	0736 3468 5085 6781 7863 9382
1378 2572 4526 6410 8133 9439	0830 3746 5125 6916 7893 9478
1380 2649 4533 6748 8157 9500	0952 3835 5269 7073 8069 9482
1400 2687 4546 6859 8183 9535	1421 3929 5305 7179 8193 9553
1462 2689 4682 6965 8251 9554	1702 3959 5552 7185 8218 9570
1696 2795 4695 7139 8323 9744	2168 4045 5586 7202 8236 9997
1701 2919 4946 7218 8405 9947	2204 4108 5635 7239 8669 9999
1740 3243 5661 7275 8454	2256 4196 5647 7279 8696
1755 3287 5663 7305 8463	2286 4225 5714 7344 8761

KUIL SERIES Dr No:22	ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 372304	1st Prize Rs.100000/- 891228
2nd Prize Rs.7000/- 71371	2nd Prize Rs.7000/- 11740
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
13009 46398 52184 54023 59868	00533 07002 07969 25632 37159
61205 66103 83844 95605 96406	42494 57281 59746 62817 80439
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1949 2441 2853 2857 4755	0491 0518 2177 4490 5668
5271 6016 6959 9225 9961	6485 6499 7780 7856 8476
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0280 2249 2891 2939 3277	0457 2835 4140 4389 4409
4299 5588 6748 8090 9769	5782 6240 7277 7460 8594
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0415 1965 3409 5164 6869 8912	0068 1688 3169 4776 6273 8165
0429 2004 3479 5332 7045 9024	0187 1705 3242 4777 6286 8306
0462 2048 3507 5435 7089 9058	0238 1720 3396 4863 6446 8418
0564 2087 3511 5529 7215 9265	0297 1812 3689 4878 6885 8422
0755 2174 3768 5549 7274 9375	0298 1866 3883 4925 7018 8645
0930 2193 3782 5557 7322 9376	0477 1964 4111 5055 7205 8664
1022 2266 3853 5574 8075 9398	0599 2019 4148 5397 7389 8766
1081 2367 3910 5868 8087 9418	0616 2064 4169 5534 7395

సిరిసిల్ల కలెక్టర్‌పై కెటిఆర్ వ్యాఖ్యలు అర్థరహితం

రాష్ట్ర ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల సంఘం ఖండన

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్రంలోని సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌పై మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ చేసిన ఆధారరహిత ఆరోపణలను తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖం డించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో సివిల్ సర్వీస్ అధికారిపై చేసిన విమర్శలు ఆయన నిష్పక్షపాతం, విశ్వసనీయతను ప్రశ్నించేలా ఉందని అభిప్రాయ పడింది. ఈ వ్యాఖ్యలు పాలనా విధా నాలు, రాజ్యాంగ నిబద్ధత ఆధారంగా సివిల్ సర్వెంట్స్ నిర్వర్తించే బాధ్యతలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొంది. ప్రజాసేవలో అధికారి విధులను నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా, ఎటువంటి భయాం దోళనలు లేకుండా నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ఇటువంటి నిరాధార ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థలపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయని ఐఎఎస్ అధికారుల సంఘం వ్యాఖ్యా నించింది. మరోపక్క కెటిఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ ఐపిఎస్ అధికారులు సంఘం కూడా స్పందించింది. సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు తమ పూర్తి మద్దతు తెలియజేస్తుందని ప్రకటించింది. సివిల్ సర్వీసు అధికారుల గౌరవం, స్వతంత్రత, నిష్పక్ష పాతత్వాన్ని కాపాడటానికి తాము అండగా నిలబడ తామని సంఘం స్పష్టం చేసింది. కలెక్టర్ విధులను రాజకీయంగా వక్రీకరించే ప్రయత్నాలు, విధినిర్వహణ సామర్థ్యాన్ని దెబ్బతీయడంతోపాటు, పాలన పట్ల ప్రజల నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తాయని పేర్కొంది. ఇటువంటి నిరాధార ఆరోపణలను వెంటనే నిలిపివేయాలని, వ్యవస్థల గౌరవాన్ని, రాజ్యాంగం ద్వారా కల్పించిన న్యాయబద్ధతను గౌరవించేలా వ్యవ హరించాలని తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది.

ధరణి పెండింగ్ దరఖాస్తులపై ప్రభుత్వం మార్గదర్శకాలు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త : ధరణి పోర్టల్‌లో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం చాలాకాలంగా ఎదురు చూస్తున్న బాధితులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో భాగంగా అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిలో ధరణి దరఖాస్తులను పరిష్కరించేలా గురువారం భూ పరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ మార్గదర్శకాలు జారీ చేశారు. ధరణి కమిటీ ఇచ్చిన సూచనల మేరకు ఈ మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఈ సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

రేపు ప్రభుత్వ పాఠశాలలు బంద్

ఫుడ్‌పాయిజన్ ఘటనలకు నిరసనగా

బంద్‌కు పిలుపునిచ్చిన ఎస్ఎఫ్ఐ

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రేపు(శనివారం) ప్రభుత్వ పాఠశాలల రాష్ట్ర బంద్‌కి పిలుపునిచ్చింది. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని.. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని సంఘం రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. ఫుడ్ పాయిజన్ మూలంగా విద్యార్థులు చనిపోతున్నా అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయని.. వాటిల్లో రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ సమస్యలపై కనీసం సమీక్ష చేసే పరిస్థితి కడా రాష్ట్రంలో లేకుండా పోయిందని నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యా నికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతి గృహాలు, గురుకులాలు, కెజిబివిలపై రివ్యూ చేసి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సర్కారుకు విజయోత్సవాలు నిర్వహించే అర్హత లేదు

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

రాణి రుద్రమరెడ్డి

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యేడాది పాలనలో రైతులను దగా చేసి, రైతు పండుగ పేరిట మూడు రోజుల పాటు విజయోత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై బిజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన తొమ్మిది హామిలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుకు విజయోత్సవాలు నిర్వహించుకునే అర్హత లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ రైతు విజయోత్సవాలకు బదులు రైతు మోసాల ఉత్సవాలు జరుపుకోవాలని ఎద్దేవా చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాణి రుద్రమ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో రైతులకు చేసిన మోసాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా రాణి రుద్రమ మాట్లాడిన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యేడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో మూడు రోజుల పాటు రైతు విజయోత్సవసభ పేరుతో కొత్త తరహా ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, రైతులకు ఏం ఒరగబెట్టకుండానే సంబరాలు చేసుకునేందుకు సిద్ధమయ్యారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకునేవి రైతు విజయోత్సవాలు కాదు రైతు మోసాల ఉత్సవాలు అన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు పంటను అమ్ముకుంటే సరైన మద్దతు ధర రాక, బోనస్ అందక, కొనుగోలు కేంద్రాలులేక గోస పడుతుంటే విజయోత్సవాలు చేసుకుంటారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కారు ఏ మొహం పెట్టుకుని రైతు విజయోత్సవాలు చేసుకుంటున్నట్లు? కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలకు న్యాయం చేయకపోగా వారి భూములు గుంజుకుంటూ దుర్మార్గ పాలన చేస్తున్నదని అన్నారు. రైతు విజయోత్సవాలు చేసుకునే అర్హత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలకు క్షమాపణ చెప్పి, రైతు విజయోత్సవాలు జరుపుకోవాలన్నారు.

దేశ చరిత్రలో తొలిసారిగా ఆఫ్‌షోర్ మినరల్స్ బ్లాక్స్ వేలం

బ్లూ ఎకానమీ ద్వారా గ్రీనర్ ప్లానెట్ సాధ్యమన్న ప్రధాని

2030 నాటికి లక్షకోట్లకు చేరనున్న ఆఫ్ షోర్ మినరల్స్ మార్కెట్

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: దేశ చరిత్రలో తొలిసారిగా ఆఫ్‌షోర్ మినరల్స్ బ్లాక్స్ వేలం కార్య క్రమం జరిగిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలోని అశోకా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా ఆఫ్ షోర్ ఏరియా మినరల్ బ్లాక్స్ వేలం జరిగిందని, దేశ చరిత్రలో ఆఫ్ షోర్ మైనింగ్‌లో ఓ కొత్త అధ్యాయం ప్రారంభం కానుందన్నారు. ప్రధానమంత్రి మోడి దార్శనికతకు అనుగుణంగా ముందుకెళ్తున్నామని, బ్లూ ఎకానమీ ద్వారా గ్రీనర్ ప్లానెట్ సాధ్యమని మోడి తరచూ చెబుతున్నారని అన్నారు. ఆఫ్ షోర్ మినరల్ డెవలప్ మెంట్ యాక్ట్ 2002ను 2010వ సంవత్సరంలో వినియోగంలోకి తీసుకొచ్చారని, కానీ ఆ తర్వాత 13 ఏళ్లపాటు లిటిగేషన్లు, ఇతర సమస్యల కారణంగా వేలం జరగలేదని అన్నారు. భారతదేశంలో 21 లక్షల ఎకరాల ఆఫ్ షోర్ మినరల్ కెపాసిటిని ఎక్స్‌ప్లోర్ చేశామన్నారు. దీని ద్వారా వికసిత్ భారత దిశగా భారతదేశపు మైనింగ్ రంగం మరింత పురోగతి సాధించనుందని అన్నారు. ప్రపంచంలో చాలా తక్కువ దేశాలు ఆఫ్ షోర్ మైనింగ్‌లో పనిచేస్తు న్నాయని అన్నారు. ఇప్పటి నుంచి భారతదేశం కూడా ఈ జాబితాలో చేరనుందన్నారు. రెన్యూ వబుల్ ఎనర్జీ ఎక్విప్ మెంట్స్, ఎలక్ట్రిక్ వాహ నాల డిమాండ్ పెరిగిందని, భవిష్యత్తులో మరింత పెరగనుందన్నారు. తదను గుణంగా ఇందులో వినియోగించే లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర క్రిటికల్ మినరల్స్ డిమాండ్ పెరగనుందన్నారు. అంతర్జాతీయ

ఏజెన్సీల అంచనాల ప్రకారం 2030 నాటికి ఆఫ్ షోర్ మినరల్స్ మార్కెట్ దాదాపు లక్షకోట్లకు చేరనుందని అన్నారు. మనం వివిధ క్రిటికల్ మినరల్స్‌ను పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటున్నాం. ఇది భారతదేశానికి ఓ సవాల్, ఓ అద్భుతమైన అవకాశం అన్నారు. ఈ క్రిటికల్ మినరల్ రంగంలో మనం ఆశాకిరణంగా ముందుడుగు వేసేందుకు విస్తృతమైన అవకాశాలున్నాయన్నారు. భారతదేశంలో చాలా త్వరగా క్రిటికల్ మినరల్ మిషన్ ప్రారంభించుకోనున్నామన్నారు. ప్రభుత్వ పిఎస్‌యూ కాబిల్ ద్వారా విదేశాల్లోని క్రిటికల్ మినరల్స్ ఎక్స్ ప్లొరేషన్ యాక్టివిటీని ప్రారంభించా యన్నారు. అర్జెంటీనాలో 5 లిథియం బ్లాక్స్ తీసుకుని ఎక్స్ ప్లొరేషన్ చేస్తున్నామని, వివిధ ఇతర దేశాలతోనూ చర్చిస్తున్నామన్నారు.

ప్రధాని నరేంద్రమోడి ఆదేశాల ప్రకారం ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రకటించారు అన్నారు. ప్రకటించిన 5 నెలల్లోనే ఈ దిశగా మేము కీలకమైన ముందడుగేశామన్నారు. రానున్న రోజుల్లో ఈ దిశగా మరిన్ని ట్రాంచెస్‌లో వేలం వేయనున్నాం. ప్రభుత్వ పిఎస్‌యూలతోపాటు, ప్రైవేట్ సంస్థలను భాగస్వాములు చేసి ఈ రంగాన్ని మరింత ఉత్తమ ఫలితాలకోసం ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం సంస్కరణలు తీసుకొచ్చామన్నారు.

పారదర్శకంగా మినరల్ బ్లాక్స్ వేలం కారణంగా, రాష్ట్రాల రెవెన్యూ కూడా గణనీయంగా పెరిగింది. 2004-2015 వరకు రాష్ట్రాల రెవెన్యూ 60 వేల కోట్లుంటే 2025-2024 వరకు ఇది రూ.2.54 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. దాదాపు నాలుగు రెట్లు రెవెన్యూ రాష్ట్రాలకు పెరిగిందన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. ముందు ముందు..మరింత పురోగతి సాధిస్తాం అన్నారు.

మన దగ్గర మైనింగ్ రంగంలో వివిధ విభేదాలకు సంబంధించి విస్తృతమైన అనుభవం ఉందని అన్నారు. జిఎస్ఐ అనుభవ ప్రైవేట్ రంగం సృజనాత్మకతను సమ్మిళితం చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తాం అన్నారు. సహకారంతో బ్లూ ఎకానమీ రంగంలో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మనిర్భర భారత నిర్మాణంలో, వికసిత భారత నిర్మాణంలో ముందుకెళ్తామన్నారు.

ఆరు రాష్ట్రాల్లోని 22 కేంద్రాలపై ఎన్ఐఎ దాడులు

న్యూఢిల్లీ, నవంబరు 28: జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ గురు వారం ఆరు రాష్ట్రాల్లోని 22 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహిం చింది. మానవ అక్రమ రవాణా, సైబర్ మోసాలకు సంబంధించి లింకయి ఉన్న ఫిర్యాదులపై ఈ దాడులుచేసింది. నిర్దిష్టమైన నిఘా సమాచారం అందడంతో వ్యవస్థీకృత అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదించేక్రమంలో ఈ దాడులునిర్వహించింది. నిర్బంధ కార్మిక చాకిరీ, కార్మిక దోపిడీ ఇటు భారత్‌లోను విదేశాల్లోను కూడా ఇటీవల ఎక్కువయింది. ఈక్రమంలో అందిన ఫిరానయదులపై హోంశాఖ ఆదేశాలతో ఎన్ఐఎ దాడులు ప్రారంభించింది. బీహార్‌లోని గోజాల్‌గంజ్ పోలీసులనుంచి ఈ కేసును ఎన్ఐఎ టేకప్‌చేసింది. ఈ మాఫియాకు మైన్మార్, లావోస్‌లలో కూడా సిండికేట్ ఉన్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. రాష్ట్రపోలీసుల సాయంతో ఆరురాష్ట్రాల్లోను విస్తృత దాడులు నిర్వహించింది. అనుమానితుల ఇళ్లు, వారి కేంద్రాల్లో సోదాలు నిర్వహించింది. కఠినమైన చట్టాలు, అంతర్జాతీ యంగా ఒప్పందాలు ఉన్నప్పటికీ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లు చట్టాల్లోని లొసుగులు ఆధారంగా దేశాలను సైతం దాటించి కొనసాగిస్తున్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ సహస్రలింగేశ్వర స్వామి దేవస్థానము
ECIL 'X' రోడ్స్, కాప్రా (మం), మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం
బహిరంగ వేలము ప్రకటన తేదీ: 28.11.2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! శ్రీ సహస్రలింగేశ్వర స్వామి దేవస్థానము, ECIL 'X' రోడ్స్, కాప్రా (మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జిల్లా దేవస్థానము నందు 2025-26 సంవత్సరమునకు అనగా తేదీ: 01/02/2025 నుండి 31/01/2026 వరకు కొబ్బరికాయలు/పూజా సామాగ్రి అమ్ముకొనుట/కొబ్బరి చిప్పలు/కిరాణా సరుకులు సప్లై చేయుట/ఆమ్మవారి వీరల సేవరణకు తేదీ: 06.12.2024 శుక్రవారం రోజున ఉదయం 11.30గం.లకు దేవాదాయశాఖ అధికారులు మరియు అందరి సమక్షంలో బహిరంగ వేలము నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు పూర్తి వివరములు కొరకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.
DIPR.NO. 7176-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 28.11.2024 సం/-.నిర్వాహణాధికారి.

ఇ-వేలం ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి సమాచారం నిమిత్తం ప్రకటించునది ఏమనగా హకీంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ప్రాంగణంలో నిలబడి నిటారైన 05 నం.ల ఆకుపచ్చని చెట్లు 06.12.2024న ఉ.11.30 గం.కు సికింద్రాబాద్-500003, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సర్కిల్, డిఫెన్స్ ఎస్టేట్ కార్యాలయం యొక్క ఆఫీస్‌లో నిర్వర్తించనున్న బహిరంగ వేలం ద్వారా అమ్మివేయబడుతున్నట్లు ప్రకటిస్తున్నారు. కాంట్రాక్టర్‌కు ఆ చెట్లను 05.12.2024 ఉ.11.00 గం. వద్ద చూపించబడును. ఉద్దేశం గల కాంట్రాక్టర్లు స్థానిక మిలటరీ అథారిటీ (మొబైల్ నం. 9908499336)తో సంప్రదించి సదరు చెట్లు మరియు అవి ఉన్న స్థానాన్ని వచ్చి తనిఖీ చేసుకోవడానికి అనుమతించబడతారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
సం/- (C. దినేష్ కుమార్ రెడ్డి)
డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్
T & AP సర్కిల్, సికింద్రాబాద్

DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)
1St Floor, Triveni Complex, Abids, Hyderabad-500001
O.A.No.: 370 OF 2024
BANK OF MAHARASHTRA, ... Applicant
And
M/s. SHAKTIPEET PROCESSOR & ANOTHER ... Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1) M/s. Shakthipeeth Processor, Rep By its Proprietor, Narotam Kumar Yogi, O/o. 4-7-156/112, Sai Nagar, Mushkall Mahal, Attapur, Rajendranagar, Hyderabad, RR Dist-500030, TG.
2) Mr. Narotam Kumar Yogi, Age: 35, Occ: Business, R/o. Plot No. 8, Flat No. 303, 2nd Floor, Jyothi Residency, Pupalguda, Rajendranagar Mandal, RR Dist-500089, TG. ...Defendants
Please take the summons in the above O.A. No. 370 of 2024 filed by the Applicant for Recovery of Money of Rs. 3,07,01,498.70/- against you. The Hon'ble Tribunal Ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Daily, news paper and posted the matter to 08-01-2025.
in accordance with sub-section (4) of section 19 of the Act, the defendants are directed as under.
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original aplication;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 08.01.2025 at 10.30 am at Debts Recovery Tribunal-II, 1St Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default, the Application will be heard and determined in your absence 26th day of November 2024.
(By order of the Court)
Sd/- Asst Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad

9 రోజులపాటు ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు

డిసెంబరు 1 నుంచి 9 వరకు.. షెడ్యూల్ ఖరారు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 28: ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 1నుంచి 9 వరకు షెడ్యూల్‌ను ఖరారు చేసింది. డిసెంబర్ 1- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 2వ దశకు శంకుస్థాపన కార్యక్రమాలు. విద్యార్థుల కోసం వ్యాస రచన పోటీలు. సీఎం కప్ పోటీలు (డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 8 వరకు). డిసెంబర్ 2- 16 నర్సింగ్, 28 పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం.
213 కొత్త అంబులెన్సులు ప్రారంభం.33 ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ల ప్రారంభం. ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్ల పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం. డిసెంబర్ 3- హైదరాబాద్ రైజింగ్ కార్యక్రమాలు,ఆరంగర్ నుండి జూ పార్క్ ఫ్లైఓవర్ ప్రారంభం.
రూ.150 కోట్లు విలువైన బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభం. కెటిఆర్ పార్క్ సమీపంలో 6 జంక్షన్ల అభివృద్ధి పనుల ప్రారంభం, డిసెంబర్ 4- తెలంగాణ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ భవన శంకుస్థాపన. వర్చువల్ సఫారి, వృక్ష పరిచయం కేంద్రం ప్రారంభం, 9,007 మందికి నియామక పత్రాల అందజేత. డిసెంబర్ 5- ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం. స్వయం సహాయక గ్రూపుల్లో చర్చలు, 3 (మేడ్చల్, మల్లేపల్లి, నల్గొండ లో) అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ప్రారంభం.
ఘట్‌కేసర్‌లో బాలికల ఐటిఐ కాలేజీ ప్రారంభం. డిసెంబర్ 6- యాదాద్రి పవర్ ప్లాంట్ లో విద్యుదుత్పత్తి ప్రారంభం. 244 విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన. డిసెంబర్ 7-స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం. పోలీస్ బ్యాండ్ ప్రదర్శన. తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు.
డిసెంబర్ 8- ఏడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రాజెక్టుల ప్రారంభం. 130 కొత్త మీ సేవల ప్రారంభం. ఎఐ సిటీకి భూమి పూజ, స్పోర్ట్స్ యూనివర్శిటీకి శంకుస్థాపన, తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు. డిసెంబర్ 9- లక్షలాది మంది మహిళా శక్తి సభ్యుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ, ట్యాంక్ బండ్ మీద ముగింపు వేడుకలు డ్రోన్ షో, ఫ్లైర్ వర్క్, ఆర్ట్ గ్యాలరీ, వివిధ స్టాళ్ల ఏర్పాటు.

వివరాలు నమోదు చేసిన అధికారులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 28: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వివరాలు నమోదు చేయించుకున్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్, అధికారులు నమోదు చేసుకు న్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.
సర్వే పురోగతిపై సిఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని అధికారులను ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఖచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వీలయినంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

కులగణన సర్వే చేయించుకున్న సిఎం రేవంత్

గొప్ప సామాజిక కార్యకర్త జ్యోతిరావుఫూలే

బిజెపి కార్యాలయంలో చిత్రపటానికి నివాళులు అర్పించిన బిజెపి నేతలు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, సమాజంలో మూఢ నమ్మకాలు, అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు కొత్తదారి చూపిన గొప్ప సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతిబాపూలే అని బిజెపి నేతలు కొనియాడారు.

పూలేవర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయిత అన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక కార్యకర్త, మహిళల ఉద్ధరణ కోసం, వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడం కోసం కృషిచేశారన్నారు. నాటి సమాజంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పూలే పోరాటాలు చేశారని అన్నారు. వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చా రన్నారు. నరేంద్ర మోడి, బిసి, ఎస్సీ, ఎస్టీలకు మేలు చేసేలా పాలన అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అన్నారు. కుల దురహంకారానికి వ్యతిరేకంగా భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం వేసిన జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాం. బిసి వ్యాపారస్తులకు రూ. 10 లక్షల మేర పూచీకత్తు లేకుండా రుణాలిస్తామని చెప్పి ఆ మాటే మరిచిపోయారు. మహాత్మా జ్యోతిబా పూలే, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్, శ్రీకాంతాచారి విగ్రహాలను ఆవిష్కరిస్తామని చెప్పారు, ఇంతవరకు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేలా బిసి చైతన్య యాత్ర నిర్వహిస్తాం అన్నారు.

శ్రీశైలంలో కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

ప్రమాదకరస్థాయికి రిజర్వాయర్ నీటిమట్టం

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తుం డడంతో శ్రీశైలం ప్రాజెక్టులో నీటిమట్టం ప్రమాదకర స్థితికి చేరకుంటున్నాయి. నెల రోజుల క్రితం వరకూ నిండుకుండలా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వలు దారుణంగా పడిపోయాయి. అధికారిక సమాచారం ప్రకారం గురువారం నాటికి శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వ 215 టీఎంసీల నుంచి 130 టీఎంసీలకు పడిపోయింది. ఆటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణకు చెందిన కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల నుండి పోటిపడి మరి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. దీంతో నదిలో నిలువ ఉండాల్సిన నీరు భారీగా దిగు వకు విడుదల అవుతుంది. ఈ కారణంతోనే శ్రీశైలం నీటి నిల్వ దారుణంగా పడిపోయినట్లు తెలుస్తోంది.
ప్రతిరోజు విద్యుత్ ఉత్పత్తి కోసం నీటి విని యోగిస్తుండగా, ఔట్‌ఫ్లో 35,315 క్యూసెక్కులు ఉంటుంది. దీంతో శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 867.40 అడుగులకు చేరుకుంది. కుడిగట్టులో విద్యుత్ ఉత్పత్తి నిలిపి వేయగా, ఎడమ గట్టులో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. అయితే ఔట్‌ఫ్లో ఇలానే కొనసాగితే మరో రెండు నెలల్లో శ్రీశైలం జలాశయం పూర్తిగా అడుగంటి పోతుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

భారత సరకార
కారపొరేట కార్య మంత్రాలయ
త్వరిత కార్పొరేట్ సమాపన ప్రసంస్కరణ కేంద్ర (సి-పేస),
ఆఐ.ఐ.సి.ఒ. బిల్డింగ్, 7వి మంజి

వార్త

నీవు కావాలన్నది సాధించుకోవాలనుకుంటే
నీలో ఉన్న శక్తిని నీవు విశ్వసించాలి.

-రాబర్ట్ ఆంథోనీ

సూత్రధారులే మూలం

ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందం కదిలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు కూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. ప్రపంచంలో మరెక్కడా దొరకని అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెరవడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకంజ వేయడంలేదు. ఇందుకు వారు వాడుతున్న మారణాయుధాల విషయంలో వారి వద్ద నుండి గతంలో స్వాధీనం చేసుకున్న అత్యాధునిక ఆయుధాలే సజీవసాక్ష్యం. ఇటీవల కాలంలో ఎర్రచందనం దుంగలను తరలించుకుపోవడం భారీగా పెరిగినట్లు వార్తలు అందుతున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎర్రచందనం తరలించుకుపోతున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నంచేయడంతో ఆయనను తొక్కించుకుంటూస్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగా మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం చేజ్ చేసిన తర్వాత అతికష్టంపై పట్టుకోగలిగారు. దొరికిన ఇద్దరు స్మగ్లర్లు తమిళనాడుకు చెందినవారిగా గుర్తించి కేసు నమోదుచేసి అరెస్టు చేశారు. అప్పుడేకాదు అంతకు ముందు కూడా ఇలా పట్టుబడినవారిపై ఎన్నో కేసులు పెట్టారు. అయితే ఆ కేసులు ఏమయ్యాయి. కోర్టుల్లో ఏమేరకు వారికిశిక్షలు వేయించగలిగారనేది ప్రశ్నలే. అధిక శాతం కేసులు వీగిపోతున్నాయి. ఈకేసుల్లో కూడా శిక్షలు పడినవారు తిరిగివచ్చి అదే స్మగ్లింగ్‌లో పాల్గొంటున్నారు. ప్రతిసారి కూలి కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూల గొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప దీనివెనుక ఉన్న పెద్దలగూర్చి తెలుస్తున్నా కూడా పట్టుకోలేకపోతున్నారు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరిది ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆ వైపు దృష్టి సారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించడానికి ప్రయత్నాలు చేయడం ప్రయోజనం లేకుండా పోతున్నది. ఈ స్మగ్లింగ్ ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు.వాస్తవంగా ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితా సైట్స్(కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్‌డేంజర్డ్ స్పెయిస్)లోకి చేర్చారు. ఎర్రచంద నం దుంగల ఎగుమతి నిషేధం అమలులోకి వచ్చింది. వాస్తవంగా పరిశీలిస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాలలో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుండడం ఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి అమ్ముకుంటున్నారు. సముద్ర మార్గాలద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులను కూడా పొందుతున్నారు.చెన్నై,ముంబాయి, కొచ్చి, తదితర రేవుల నుండి కూడా సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డుమార్గాలను వదిలి పెట్టడం లేదు. ఆ చెట్లు కేవలం వెలుగొండ, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణమేమిటి? ఇప్పటికీ మన శాస్త్రవేత్తలుకనుక్కోలేకపోతున్నారు. 17వందల సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. పెరిగినా అవసరమైన నాణ్యత రాకపోవడం ప్రయోజనం లేకుండాపోయింది. ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు అనే విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాల్లో, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పని తేలిపోయింది. అణుఇంధనంలోనూ, శృంగార సామర్థ్యంపెంచే మందుల్లోనూ వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరొకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ తాము ఎందుకు కొంటున్నారో ఎలా ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి చివరకు చేరేసరికి ఆరేడు కోట్ల రూపాయల వరకు పలుకుతుందని చెప్తున్నారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్రాక్షన్ నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను వ్యాపకంగా మార్చుకున్నారు.దీనికితోడు అటవీశాఖ సిబ్బంది కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్లపాలిట వరాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. కడుపు కూటి కోసం ఎర్ర చందనం చెట్లను కూలగొడుతున్న కూలీలు పాత్రధారులే. వీరి వెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ స్మగ్లింగ్ కొంతవరకైనా ఆగుతుంది.

అల్పసంఖ్యాక వర్గాలపై వివక్ష ఇంకెన్నాళ్లు?

అల్పసంఖ్యాక వర్గాల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థలలో,వసతి గృహాలలో అధిక సం ఖ్యాక వర్గాలకు కల్పించినట్లే అల్పసంఖ్యాక వర్గాల వారికి కూడా ప్రార్థన చేయడానికి, పూజచేయడానికి వసతి కల్పించాలి, హిందూ, బౌద్ధ, క్రైస్తవ సంక్షేమ ధార్మిక సంస్థలకు ఆస్తి బదిలీ చట్టం అమలు చేయాలి. ప్రాచీన భాషలైన పాలీ సంస్కృత విద్యా మండలిని ఆధునీకరించి సరైన నిధులు కేటాయించాలి. ఏ దేశంలో నైనా మతసహనం ఉన్నప్పుడే ప్రజలందరూ సుఖశాంతులతో ఉండగలరు. లేనియెడల అశాంతికి గురయితే ఆ దేశమునుగడే ప్రశ్నార్థకమవుతుంది. మతం ఎప్పుడూ చెడ్డది కాదు అన్ని మతాలు సమానమే కానీ వాటిని ఆచరించే వారి మదిలో అసమానతలు ప్రజ్వరిల్లినప్పుడు విపరీత ధోరణులు మనిషిని పతనం చేస్తాయి.

డా. కావలి చెన్నయ్య

క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడేల్ క్యాస్ట్రో నేను హిమాలయాలను చూడలేదు కానీ షేక్ ముజబుర్ రెహమాన్‌ను చూశాను. వ్యక్తిత్వంలో, ధైర్యంలో అతను హిమాలయాలంతటివాడు. ఆ విధంగా హిమాలయాలను చూసిన అనుభవం నాకు ఉన్నది' అన్నాడు అలాంటి నేత జాతిపితగా ఉన్న దేశం బంగ్లాదేశ్. ఇలాంటి దేశంలో ఒక అల్పసంఖ్యాక వర్గం ప్రజలను, వారి హక్కులను హరించి వేయాలని చూస్తున్న ప్రస్తుత బంగ్లాదేశ్ కొందరు అతివాద ప్రజలు బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఎందుకిలా ప్రవర్తిస్తున్నాయి.విదేశీ శక్తుల హస్తమా? లేక ఆ దేశంలోనే ఆ మతం వారు తప్ప ఇతర మతాలు ఉండకూడదు అనే అతివాద ధోరణా? ఈ రకమైన ఆలోచనా ధోరణి ఎక్కడికి దారితీస్తుంది? ప్రపంచ శాంతి నెలకొంటుందా? బంగ్లాదేశ్ ఇస్లామిక్ దేశమా? లేక ప్రజాస్వామ్యమా? గమనించాల్సిన విషయం బంగ్లాదేశ్ రాజ్యాంగంలో లౌకికవాదం ప్రస్తావన ఉన్నప్పటికీ 1980 లో ఇస్లామిక్ దేశంగా ప్రకటించారు. కానీ 2010 బంగ్లాదేశ్ అత్యున్నత న్యాయస్థానం ఈ విధంగా తెలిపింది 'మనం 1972లో రాసుకున్న రాజ్యాంగంలో లౌకిక వాదం భావన ఇప్పటికీ అలాగే ఉన్నది'. కానీ లౌకిక వాదంపై ప్రభుత్వ భావన, నిబద్ధత ప్రశ్నార్థకంగా ఉంది అని పేర్కొన్నది. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను బట్టి అల్పసంఖ్యాకుల నిర్మూలనకు గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్లు అనిపిస్తున్నది. కారణం షేక్‌హసీనా ప్రభుత్వం పతనమైన నాటినుండి ఇప్పటివరకు అల్పసంఖ్యాకులపై అనేకమైన దాడులు జరిగాయి. ఆస్తులు కొల్లగొట్టబడ్డాయి. మానప్రాణాలు దోచుకోబడ్డాయి.హత్యలకు అంతులేకుండా పోయింది. 'కలలో సైతం శత్రువుకు హాని చేయవద్దని చెప్పిన గొప్ప ధర్మం ఇస్లాం' అలాంటి ధర్మాచరణ కలిగిన దేశంలో కేవలం కొందరివల్ల అందరివల్ల కాదు అపఖ్యాతి మూటగట్టుకుంటున్నది.నాటి తూర్పు పాకిస్తాన్ ప్రస్తుత బంగ్లాదేశ్‌లో బెంగాలీ భాష స్వాభిమానంగా నాటి పశ్చిమ పాకిస్తాన్ నేటి పాకిస్తాన్ పాలకుల సైనిక అణిచివేతల నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక బంగ్లాదేశ్ కోసం అంతర్యుద్ధం జరుగుతున్న సమయంలో ఆకలితో అలమటిస్తున్న ఎందరో బంగ్లాదేశీయులకు అన్నంపెట్టి ఆకలి తీర్చి అక్కున చేర్చుకున్నది ఇస్కాన్ సంస్థ. ఆ సంస్థ మూలాలు కూడా బంగ్లాదేశ్‌లోనే ఉండడం శోచనీయం. 18.2.1486 పాల్గుణ పౌర్ణమి సంధ్యా సమయాన సచిదేవి జగన్నాథ మిశ్రా పుణ్య దంపతులకు 8 మంది పిల్లలు పుట్టి వెనువెంటనే చనిపోయారు. కాని ఆఖరు 9వ సంతానంగా జన్మించిన విశ్వంబర మిశ్రా/నిమాయి (వేప చెట్టు కింద జన్మించినందున తోటి పిల్లలు పిలిచిన పేరు) గౌరాంగుడు. (తెల్లగా నిగనిగలాడుతూ అందంగా ఉన్నవాడు) శ్రీ కృష్ణ చైతన్య మహాప్రభు నాటి శ్రీహత్త లేదా నేటి సిల్హెట్ నగరం బంగ్లాదేశ్‌లో జన్మించి, స్వామిఈశ్వర పూరిచేత మంత్రోపదేశం స్వామి కేశవ భారతి చేత సన్యాసోపదేశం పొంది, గౌడియా వైష్ణవము స్థాపించి, భక్తి యోగం, అచింత్య భేదఅభేదా తత్వాలను బోధించి అతివాద అధిసంఖ్యాకులు అల్పసంఖ్యాకులపై మళ్లీ దాడులకు పాల్పడేటట్లు చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని తెలుస్తుంది. పోలీసులు,నిరసనకారుల తోపులాటలో గాయపడిన కొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుస్తున్నది.గమనించాల్సిన విషయం ఏంటంటే బంగ్లాదేశ్‌లోకానీ ఏ ఇతర ముస్లిం దేశాలలోని ముస్లింలపై ముస్లిమేతరులు దాడిచేసే పరిస్థితుల్లో లేరు. దాడి చేసిన ఘటనలు కూడా జరిగినట్లు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకుమచ్చుకైనా తెలియదు. బంగ్లాదేశ్‌లో ఎన్నో తీవ్రవాద సంస్థలు జాతి వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్న మహమ్మద్ యూనస్ ప్రభుత్వం చూసిచూడనట్లు ఉంటుంది.కారణం వారు అధిక సంఖ్యాకులు.ఇస్కాన్ సంస్థకు ప్రపంచంలోని ఏ ఇతర తీవ్రవాద లేదా ఉగ్రవాద సంస్థతో కానీ సంబంధాలు ఉన్నట్లు గాని ప్రపంచంలో ఎవరునమ్మరు.ఎన్నో మానవ ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తూ బంగ్లాదేశ్ అభివృద్ధికి తోడ్పడుతున్న సంస్థ ప్రతినిధిపై దేశద్రోహం కేసుమోపడంఅన్యాయం. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూలదోసి అక్రమంగా అధికారాన్ని చేతబట్టిన ప్రస్తుత ప్రభుత్వం అల్పసంఖ్యాక హిందూ వర్గాలపై ఎన్నో ఆకృత్యాలకు పాల్పడుతుందనడానికి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు నిదర్శనం. దేశద్రోహారోపణలపై నిర్బంధానికి గురైన కృష్ణదాస్ ప్రభుకు మంగళవారం చట్టోగ్రాం స్థానిక న్యాయస్థానం పెండింగ్లో ఉన్న కేసులను విచారించాల్సి ఉన్నందున బెయిల్ నిరాకరించడం జరిగిందనిన్యాయస్థానం తెలియజేసింది. దీనిపై మన దేశం ఆందోళన వెలిబుచ్చింది. తక్షణమే కృష్ణదాసును విడుదలచేయించాలని, అల్పసంఖ్యాక హిందువులకు రక్షణ కల్పించాలని కోరింది.అల్పసంఖ్యాకులు కృష్ణదాస్ మైనార్టీల రక్షణకై చేస్తున్న న్యాయమైన 8 ప్రతిపాదనలు అధికార బంగ్లాదేశ్ ప్రభుత్వానికి కంటగింపుగా ఉన్నాయి. ఆ ప్రతిపాదనలను ఒకసారి పరిశీలిస్తే దేశంలోని మైనార్టీలపై దాడులు,నేరాలకు పాల్పడేవారిని విచారించేందుకు ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయాలి.ఈ ఘటనల్లో నీ బాధితులకు పునరావాసం పరిహారం తప్పకుండా కల్పించాలి. అల్పసంఖ్యాకుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి. అల్పసంఖ్యాక వర్గాల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థలలో,వసతి గృహాలలో అధిక సంఖ్యాక వర్గాలకు కల్పించినట్లే అల్పసంఖ్యాక వర్గాల వారికి కూడా ప్రార్థన చేయడానికి, పూజచేయడానికి వసతి కల్పించాలి, హిందూ, బౌద్ధ, క్రైస్తవ సంక్షేమ ధార్మిక సంస్థలకు ఆస్తి బదిలీ చట్టం అమలుచేయాలి. ప్రాచీన భాషలైన పాలీ సంస్కృత విద్యా మండలిని ఆధునీకరించి సరైన నిధులు కేటాయించాలి. ఏ దేశంలో నైనా మతసహనం ఉన్నప్పుడే ప్రజలందరూ సుఖశాంతులతో ఉండగలరు. లేనియెడల అశాంతికి గురయితే ఆ దేశమునుగడే ప్రశ్నార్థకమవుతుంది. మతం ఎప్పుడూ చెడ్డది కాదు అన్ని మతాలు సమానమే కానీ వాటిని ఆచరించే వారి మదిలో అసమానతలు ప్రజ్వరిల్లినప్పుడు విపరీత ధోరణులు మనిషిని పతనం చేస్తాయి. ●

ఉపాధ్యాయులకు బోధనేతర పనులెందుకు!

వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు ప్రతీరోజూ స్కూలు మొదలైనప్పటి నుంచి స్టూడెంట్ అటెండెన్స్, ఐఎంఎంఎస్ యాప్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలు ఫోటోలు అప్లోడ్, టాయిలెట్స్ ఇన్స్పెక్షన్, ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్ ఇలాంటివి రోజూ పాఠశాల సమయంలో చేయవలసి ఉంటుంది. దీంతో ఎక్కువగా బోధనా సమయం వృధా అవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సిగ్నల్ సరిగా లేనిచోట ఉపాధ్యాయులు మొబైల్‌ఫోన్ ద్వారా డేటాయాప్స్‌లో అప్లోడ్ చేయడానికి అధిక సమయం పడుతోంది.దీంతో ఎక్కువ సమయం వృధా అవుతోంది. పాఠశాల స్థాయిలో బోధనకు ఆటంకం కలిగిస్తున్న వివిధ రకాల యాపులను, ఆన్లైన్ పనులను రద్దుచేయాలని ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. పాఠశాలలో నిత్యం ఉపాధ్యాయులు బోధనేతర పనులతో సతమతమవుతూ బోధనకు దూరమవుతున్న సంగతి అందరికి తెలిసిందే. గత ప్రభుత్వంలో ఉపయోగించిన అన్నిరకాల యాప్స్ ప్రస్తుతం కూడా వినియోగంలో ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయులపై ఉన్న యాప్స్ భారం తగ్గించి ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, యాప్స్ భారం తగ్గించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రకరకాల యాపులు డిజిటల్ పనుల వలన బోధన కుంటుపడుతున్నది. ఉపాధ్యాయుడు పాఠశాలలోకి వచ్చిన వెంటనే ఫేషియల్ అటెండెన్స్,విద్యార్థుల హాజరుకు సంబంధించి వివరాలుయాప్లో నమోదు చేయాలి.విద్యార్థుల హాజరును ఉదయం 9గంటల 30నిమిషాలు లోపు యాప్లో నమోదు చేయాల్సి ఉంది.ఇది ముగిసిన తర్వాత పది గంటల ముప్పై నిమిషాల తర్వాత మరుగుదొడ్ల ఇన్స్పెక్షన్ ఫామ్ పూర్తి చేసి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మరుగుదొడ్లకు సంబంధించి ఫొటోలను సమీప సచివాలయ వెల్ఫేర్ ఆసిస్టెంట్, స్కూలు అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక యాప్లో అప్లోడ్ చేయాల్సి ఉన్నా, అధిక శాతం పాఠశాలల్లో ఆ పనికూడా ఉపాధ్యాయులే చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బియ్యం, చిక్కీలు, గుడ్లు ,రాగి జావ సంబంధించిన వివరాలు యాప్‌లో అప్లోడ్ చేయడం, విద్యార్థుల అసెస్మెంట్ టెస్ట్‌మార్కులను ప్రతి తరగతి ఉపాధ్యాయుడు ఫేషియల్ అటెండెన్స్ యాప్లో ఎంటర్ చేయాలి. మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఐఎంఎంఎస్ యాప్లో గుడ్లు, చిక్కీస్, భోజనం వడ్డింపు తదితర వివరాలను అప్లోడ్ చేయాలి. ఇలాంటి బోధనేతర పనులతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్నారు. డిజిటల్ అసిస్టెంట్ చేయాల్సిన పనులన్నీ ఉపాధ్యాయులతోచేయించడం జరుగుతోంది. మరోవైపు విద్యాశాఖాధికారులు వంద శాతం అపార్ ఐడీలు సృష్టించమని ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారు.ఆపార్‌కార్డు జారీప్రక్రియలో ఆధార్‌వివరాలు,స్కూలు రికార్డులలో ఉన్న వివరాలు సరిపోకపోవడంతో ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. ఆధార్ వివరాలు అప్డేట్ కోసంతల్లిదండ్రులు,పిల్లలు ఆధార్‌సవరణ కేంద్రాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ●

ప్రజావాక్కు

అఖిలపక్ష సమావేశం జరపాలి!

అదానిజగన్ ముడుపుల వ్యవహారంలో న్యాయ విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పక్షాలు,మేధావులు ముక్త కంఠంతో కోరుతున్నారు. పత్రికల్లో వస్తున్న కథనాలు పరిశీలిస్తే వైకాపా అయిదు సంవత్సరాలపాలనలో అనేక కుంభకోణాలు జరిగినట్లు స్పష్టంగా తెలుస్తుంది.ఆధారాలతో సహా కేంద్ర పెద్దలకు,నేర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసినా చర్యలు మృగ్యం! మరి ఈ చీకటి బాగోతాల్లో ఎవరి పాత్ర ఏమిటో అర్థం కాకుండా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఓ సిట్టింగ్‌జడ్జిచేత గత అయిదుసంవత్సరాల్లో అదానీ సంస్థలతోనేరుగా,పరోక్షంగా జరిగిన ఒప్పందాలు, నిర్ణయాలపై న్యాయ విచారణ జరిపించి వాస్తవాలు నిగ్గు తీయాలి. రాజకీయాధికారంతో ప్రజాధనం కొల్లగొట్టడం వ్యవస్థల ఉనికికే ప్రమాదకరం!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

చాలా ఏళ్లకిందట ప్రభుత్వం ఎన్నోకోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలి వద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టింది. ఇది మెట్టుగూడా నుండి హబ్సిగూడ వెళ్లే బళ్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశంవుంది. దీనివల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేటవెళ్లే బళ్లు ఫ్లైఓవర్ కింద నుంచి నేరుగావెళ్లవచ్చు.కానీఈబళ్ళనితిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బళ్లు మెట్టిగూడ వెపు వెళ్లి మెట్రోస్టేషన్ తరువాత గీటర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్ ఎంతో అమూల్యమైన పెట్రోల్ వృధా.

-నరసింహ, లాలాపేట

వృద్ధ నేతలు తప్పుకోవాలి

వర్తమాన రాజకీయాలను వృద్ధనేతలే నడిపిస్తున్నారు. పార్టీ వ్యవహారాలన్నీ వీరి కనుసన్నలోనే సాగుతున్నాయి. ఎన్నికల సమయంలో బహిరంగ సభలు, రోడ్‌షోలలో పాల్గొంటూ ప్రచారం కూడా వీరే చేస్తున్నారు. పార్టీని గెలిపించే బాధ్యతను తామే భుజాలపై వేసుకుంటున్నారు. ఒకవయసు వచ్చాక ఎటువంటి పదవుల్లోను ఉండకూడదనే నియమంపెట్టుకుని కూడా వీరుఇలాంటి పనులు చేస్తున్నారు. పదవులను పట్టుకుని వేలాడుతున్నారు.

-ఎమ్.ఎస్ శర్మ, హైదరాబాద్

రైలు ప్రయాణం సులభతరం

కొవ్వూరు రాజమండ్రిల మధ్య గోదావరి నదిపైదాదాపు మూడు కిలోమీటర్లు పొడవు కలిగిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిని 1974 లో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేసి ఈ నవంబరుకు యాభై ఏళ్లు పూర్తి అయింది. దీని వల్ల రైళ్ల రాకపోకలు క్రమబద్ధీకరణ జరిగింది. అంతకు ముందు బ్రిటిష్‌వారుదాదాపు 150ఏళ్లక్రితం కొవ్వూరు గోదావరి స్టేషన్ల మధ్య నిర్మించిన హవలాక్ బ్రిడ్జిని మూసివేసిన తరువాత బాణం ఆకారంలో కట్టిన బ్రిడ్జ్‌వల్ల రైలు ప్రయాణం మాత్రమే చేయవలసి వచ్చేది. రైల్ కమ్ రోడ్డు బ్రిడ్జివల్ల ప్రయాణాలు ఇంకా సులభతరం అయింది. ఇంతకు ముందు రావులపాలెం ద్వారా రాజమండ్రి వైపు వెళ్లవలసి వచ్చేది. ప్రతీఏటా వీటి నిర్వహణ తప్పక చేయాలి. లేకపోతే గోదావరి మీద నీటి ప్రయాణం చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

భావి భారతం రూపుదిద్దుకునేది తరగతి గది నాలుగు గోడల మధ్యే. ఇప్పటికీ లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలపై ఆధారపడుతున్నారు. పోటీ పరీక్షలను జయించి వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయుల నైపుణ్యాలపై ఎవ్వరికీ సందేహాలు లేవు. కానీ తరచుగా ప్రభుత్వం సర్వేలు,జనగణన, ఎన్నికలు లాంటి విద్యేతర కార్యక్రమాలకు ప్రభుత్వ ఉపాధ్యాయులను వాడుకోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కూడా అనేక ఉపాధ్యాయ కేంద్రీకృత సమావేశాలను తగ్గించి బోధనకే ఉపాధ్యాయుల సేవలను వినియోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి ,అందె ,సిద్ధిపేట జిల్లా

కొత్త టీచర్లతో ప్రభుత్వ బడులకు ఊరట

పదకొండువేల అరవై రెండు టీచర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం 70 రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసి అటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చారు. కొత్త టీచర్లతో కలిపి రాష్ట్రంలో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇటీవల టీచర్ల ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవి విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15వేల ఖాళీలున్నాయి. టీచర్లుంటేనే బడులు సక్రమంగా నడుస్తాయి.

-ఆర్.మోహన్‌రావు, హైదరాబాద్

స్త్రీ, పురుష వేతన వ్యత్యాసం తగ్గేదెప్పటికి?

డి. జయరాం

ప్రపంచంలో అన్ని ప్రాంతాలలో మహిళలు పురుషుల కంటే తక్కువ వేతనం పొందుతున్నారు. లింగపరంగా సమానపనికి సమాన వేతనం పొందలేకపోవడాన్ని లింగ వేతన వ్యత్యాసం అంటారు. సరళంగా చెప్పాలంటే ఒకే ఉద్యోగాలు చేసే స్త్రీ, పురుషుల మధ్య సంపాదనలో సగటు వ్యత్యాసం.ఒకే రకమైన ఉద్యోగానికి పురుషుల కంటే మహిళలు తక్కువ సంపాదించడం వల్ల మాత్రమే లింగవేతన వ్యత్యాసం ఏర్పడదు. ఒక్కోసారి మహిళలు తక్కువ సంఖ్య లో సీనియర్ ఉద్యోగాల్లో ఉండడం వలన లింగవేతన వ్యత్యాసం ఉండొచ్చు. వేతన సమానత్వం ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. లింగవేతన వ్యత్యాసం మొత్తం ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది.మహిళలకు సమా నమైన వేతనం ఇచ్చినప్పుడు, వారి పెరిగిన ఆర్థిక భద్రత అధిక ఖర్చు శక్తికి దారితీసి స్థానిక ఆర్థిక వ్యవస్థలను పెంచి జాతీయ వృద్ధికి దోహదంచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా లింగ వేతన వ్యత్యాసం సుమారు 20శాతంగా ఉంటుందని అంత ర్జాతీయ అధ్యయనాల అంచనాలు తెలుపుతున్నాయి. పూర్తి సమయం పనిచేసే మహిళలు ఇప్పటికీ పురుషుల కంటే 15శాతం తక్కువ సంపాదిస్తున్నారు. లింగవేతన వ్యత్యాసంపై లింగ అసమానతల ప్రభావం ఉంటుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం జెండర్ గ్యాప్ ఇండెక్స్ రిపోర్ట్ 2024 ప్రకారం లింగ అంతరం 68.5శాతానికి తగ్గింది. మనుగడలో లింగవ్యత్యాసం 96శాతం, ఆర్థిక ప్రమేయం అంతరం 60.5శాతం తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగం చేస్తున్న మహిళల్లో కేవలం 28శాతం మంది మాత్రమే వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను అనుభవిస్తున్నారని అంచనా. 1981లో ఎయిర్ ఇండియా వర్సెస్ నర్గేష్ మీర్జా కేసులో భారత సుప్రీం కోర్ట్ ఇచ్చిన కీలకమైన తీర్పు కార్యాలయాల్లో లింగ ఆధారిత వివక్షతను గుర్తించి సరిదిద్దడానికి తొలి అడుగని చెప్పవచ్చు. ఎయిర్ ఇండియా మహిళా క్యాబిన్ సిబ్బంది ఉద్యోగులలో ఎవరైనా గర్భం దాల్చినచో వారు తప్పనిసరిగా పదవీ విరమణ చేయాలనే నిబంధనను సవాల్‌చేస్తూ నెర్గేస్ మీర్జా సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీం తన తీర్పులో నిబంధన రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,ఆర్టికల్ 21 ప

ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా హైకోర్టు తిరస్కృతి

హిందూ మైనార్టీల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

ఢాకా,నవంబరు 28: మైనార్టీలను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వానిదేనని మానవహక్కుల ఉల్లంఘనలపైకథిన చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా ఇస్కాన్‌ను నిషేధిత సంస్థల్లో ప్రకటించాలన్న పిటిషన్‌ను కూడా కొట్టివేస్తూ నిషేధిత జాబితాలో ప్రకటించలేమని స్పష్టంచేసింది. అలాగే దేశంలో ఇస్కాన్ కార్యకలాపాలపై కూడా ఆంక్షలు విధించలేమని వెల్లడించింది. హిందూ పూజారి చిన్మయ కృష్ణదాస్‌ను దేశద్రోహ నేరం కింద అరెస్టు చేసిన కొద్దిరోజులకు ఇస్కాన్‌ను నిషేదించాలంటూ దాఖలుచేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేసింది. ఇందుకు సంబంధించి ఇస్కాన్ ప్రకటనలున్న కొన్ని దినపత్రికల ప్రకటనలను కూడా కోర్టుకు నివేదించారు. ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై తీసుకున్న చర్యలేమిటని వివరించాలని అటార్నిజనరల్‌ను కోరింది. హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను ఈవారంలోనే అరెస్టు చేయడం, ఆయన్ను బహిష్కరించడం జరిగాయి. అయితే దాస్ అరెస్టు భారీ ఎత్తున ఉద్రిక్తతలకు దారితీసింది. న్యాయవాది సైఫుల్ ఇస్లామ్‌కూడా చనిపోయారు. హైకోర్టు విచారణ గురువారం ప్రారంభించగానే అటార్నిజనరల్ కార్యాలయం కోర్టు అడిగిన సమాచారాన్ని బెంచ్ న్యాయ మూర్తులు జస్టిస్ ఫరాహ్ మహబూబ్, జస్టిస్ దేబాశిష్‌రాయ్‌చౌదరిలముందుంచారు. అదనపు అటార్నిజనరల్ అనీక్ ఆర్ హక్, డిప్యూటి అటార్నిజనరల్ అసద్ ఉద్దీన్‌లు మూడు వేరు వేరు కేసులు నమోదుచేసామని న్యాయవాది సైఫుల్ ఇస్లామ్ ఆలిఫ్, ఇస్కాన్ కార్యకలా పాలపైనా కేసులున్నాయని, 33 మంది నిందితులను అరెస్టుచేసినట్లు తెలిపారు.

శాంతిభద్రతలను పరిరక్షించడంలో మరింత జాగ్రత్తగాఉండాలని, బంగ్లాప్రజల ప్రాణాలు, ఆస్తులు కూడా పరిరక్షించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగాబంగ్లాదేశ్‌లో హిందూమైనార్టీలపై జరుగుతున్న దాడులు హింసపట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. బంగ్లా ప్రభుత్వం దేశంలోని హిందూమైనార్టీప్రజల ప్రాణ, ఆస్తులరక్షణకు చర్యలు తీసుకోవాలని బంగ్లా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. అంతేకాకుండా సుప్రీంకోర్టులో ఉనన ఒక ప్రత్యేక గ్రూప్ న్యాయవాదులు బంగ్లా ప్రభుత్వానికి ముందు రోజు లీగల్‌నోటీసు పంపించారు. ఇస్కాన్‌ను విప్లవ సంస్థగా గుర్తించి నిషేధించాలంటూ ప్రభుత్వానికి నోటీసులో వివరించారు. పదిమంది న్యాయవాదుల తరపున అల్‌మమున్ రస్సెల్ ఈ నోటీసు పంపించారు. న్యాయవాది ఇస్లామ్ హత్యకు సంబంధించిన బాధ్యులను ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్‌చేసారు. ఇస్కాన్ బంగ్లాదేశ్‌లో విప్లవసంస్థగా కార్యకలాపాలు సాగిస్తోందని నోటీసులో వివరించారు. బంగ్లాదేశీ మాజీ ఇంటెలి జెన్స్ అధికారుల పుస్తకాన్ని ప్రస్తావిస్తూ ఇస్కాన్ మతపరమైన కార్యకలాపాలను ప్రోత్సహిస్తోందని, విద్వేషాలను రెచ్చగొడుతోందని న్యాయవాది తననోటీసులో వివరించారు. సాంప్రదాయ హిందూ కుటుంబాలపై విద్వేషాలను మరింత రెచ్చగొడుతోందన్నారు. దిగువ స్థాయి హిందూ కులాలను బలవంతంగా ఇస్కాన్‌లోకి చేర్చుకుంటున్నదని ఆ నోటీసులో ఆరోపించారు. 2009 యాంటి టెర్రిజమ్ చట్టంపరిధిలో తక్షణ చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, ఐజిపిలు ఆదేశాలు జారీచేసారు.

అతివిశ్వాసమే కాంగ్రెస్‌ను దారుణంగా దెబ్బతీసింది

శివసేన సంచలన ఆరోపణలు

ముంబై, నవంబరు 28: మహారాష్ట్రలో కాంగ్రెస్ అతివిశ్వాసమే అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమి ఓటమికి కారణమని మిత్రపక్షం శివసేన ఆరోపించింది. ఎంవిఎలో సీట్ల పంపకాలవిషయంలో కాంగ్రెస్ ప్రదర్శించిన వైఖరి.. కూటమి విజయావకాశాలను దెబ్బతీశాయని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు శివసేన (యుబిటి) సీనియర్ నేత, మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత అంబాదాస్ దాన్వే మాట్లాడుతూ.. ఉద్ధవ్‌ఠాకరేను ముఖ్యమంత్రి అభ్యర్థిగా పేర్కొంటూ మహా వికాస్ అఘాడీ ఎన్నికలకు వెళ్లాల్సిందని అన్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత హర్యానా, జమ్మూ కాశ్మీర్‌లో మాదిరిగానే మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌కు మితిమీరిన ఆత్మవిశ్వాసం ఉంది. ఇదే ఫలితాల్లో ప్రతిబింబించింది. సీట్ల పంపకాల చర్చల సమయంలో కాంగ్రెస్ వైఖరి మమ్మల్ని బాధించింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉద్ధవ్‌ను ప్రకటించాల్సి ఉండేది. అలా చేయకపోవడం మా అవకాశాలను దెబ్బతీసింది. అలా చేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి' అని దాన్వే పేర్కొన్నారు. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రకు సంబంధించిన 48 స్థానాల్లో మహా వికాస్ అఘాడి అత్యధికంగా 30 చోట్ల గెలుపొందింది. మిత్రపక్షాలతో పోలిస్తే కాంగ్రెస్ ఎక్కువగా 13 స్థానాల్లో గెలుపు సాధించింది. ఇదే జోష్ మీదున్న కాంగ్రెస్.. రాష్ట్ర ఎన్నికలకు ముందు సీట్ల భాగస్వామ్య చర్చల సమయంలో గట్టిగా బేరసారాలు చేసింది.

ఇది కూటమిలో ఘర్షణకు దారితీసింది. చివరకు 103 స్థానాల్లో పోటీ చేసినా కేవలం 16 మాత్రమే గెలిచింది. 89 స్థానాల్లో పోటీ చేసిన శివసేన(యుబిటి) 20 స్థానాల్లో విజయం సాధించింది. మూడో మిత్రపక్షమైన శరద్‌పవార్ ఎన్సీపి 87 స్థానాల్లో పోటీచేసి 10 స్థానాల్లో గెలిచింది. మరోవైపు శనివారం వెల్లడైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి సారథ్యంలోని పాలక మహాయుతి కూటమి అఖండ విజయం సాధించిన విషయంవిదితమే. బిజెపి 132చోట్ల విజయకేతనం ఎగురవేసి అతిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేన 57స్థానాల్లో గెలుపొందగా.. అజిత్‌పవార్ ఎన్సీపి 41 చోట్ల విజయం సాధించింది.

రైళ్లలో బ్లాంకెట్ ఉతుకు నెలకు ఒక్కసారే..

కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 28: రైల్వే ఎసిబోగీల్లో ప్రయాణీకుల కోసం రైల్వేశాఖ ఇచ్చే బ్లాంకెట్లను ఒకసారి ఉపయోగించిన తర్వాత శుభ్రంచేసి ఇస్తారనుకుంటే భ్రమ మాత్రమేనని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. బ్లాంకెట్లను నెలకు ఒకసారి మాత్రమే ఉతుకుతారని తేలింది. స్వయంగా కేంద్రరైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంటులో ఈ విషయాన్నివెల్లడించారు. ఈమేరకు కాంగ్రెస్ ఎంపి కుల్దీప్ ఇందోరా అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రయాణీకులకు సౌకర్యం, భద్రతలకే రైల్వేశాఖ పెద్దపీట వేస్తుందని కేంద్రమంత్రి వైష్ణవ్ వెల్లడించారు. ఏసీబోగీ ప్రయాణీకుల సౌకర్యంకోనం ప్రస్తుతం అందిస్తున్న బ్లాంకెట్లు తేలికగా సులభంగా ఉతికేందుకు వీలుగా తయారుచేసినవని మంత్రి చెప్పారు. వాడిన ప్రతిసారి వాటినిశుభ్రంచేసిమరోసారి ఉపయోగిస్తామని, కనీసం నెలకు ఒకసారి పూర్తిగా ఉతికిస్తామని వివరించారు. దీని కోసం రైల్వేశాఖ అధునాతన లాండ్రీ వ్యవస్థను అభివృద్ధిచేసిందనిమంత్రి వెల్లడించారు.

అమెరికా ఉద్యోగుల్లో ఎలాన్ మస్క్ గుబులు!

మూకుమ్మడి తొలగింపులపై అందరిలో ఆందోళన

వాషింగ్టన్, నవంబరు 28: అధ్యక్ష ఎన్నికల ప్రచారం నుంచి డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత అమెరికా రాజకీయాల్లో ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ట్రంప్ నేతృత్వంలోని ఎఫిషియెన్సీ శాఖ బాధ్యతలు స్వీకరించనున్న ఆయన ఇప్పటికే తన విధులు నిర్వర్తించడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయన చేసిన పోస్టు ఫెడరల్ ఉద్యోగుల్లో గుబులు రేపుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ(డిఒజిఇ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసిందే. ప్రస్తుత అమెరికా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందని.. ప్రభుత్వ వ్యవస్థల్లో సమూల మార్పులే లక్ష్యంగా 'డోజ్' ప్రాజెక్టు రూపొందించామని అధికారులు పేర్కొన్నారు.

ఈ శాఖను సమర్థంగా ముందుకు తీసుకెళ్లి ప్రభుత్వ వ్యవస్థలో మస్క్, వివేక్ మార్పులు తెస్తారని తాను ఆశిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. యేటా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. సమాఖ్య సంస్థలను పునర్నిర్మించి మస్క్, వివేక్ తన పాలనకు మార్గం సిద్ధం చేస్తారని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వారిరువురి ఆదేశించారు.

బాధ్యతలు స్వీకరించకముందే మస్క్ ఆ పని మొదలుపెట్టారు. ఫేక్ జాబ్స్ అంటూ వ్యాఖ్యలు చేసిన ఆయన.. మూకుమ్మడి తొలగింపులకు పిలుపు నిచ్చారు. పర్యావరణ సంబంధిత విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారి పేర్లు, వారి వివరాలతో ఉన్న పోస్టును షేర్ చేశారు. ఫెంటానిల్ హ్యాండిల్‌లో తొలుత ఆ వివరాలు పోస్టు అయ్యాయి. దాంతో ఆ సిబ్బంది నెగెటివ్ కామెంట్లు ఎదుర్కొంటున్నారు. చివరకు ఒక తన సోషల్ మీడియా ఖాతాను డిలీట్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఉద్యోగులను భయపెట్టేందుకే మస్క్ ఈ తరహా వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధమతున్నారని ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు ఎవెరెట్ కెల్లె ఆరోపించారు. ఇది మస్క్‌కు అలవాటైన మార్గమంటూ వ్యాఖ్యలు చేశారు. పొమ్మనలేక పొగబెట్టడం లేక నెక్స్ట్ మీరే అనే రీతిలో బెదరించడమే ఇక్కడ కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఓ కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తున్నదని దుయ్యబట్టారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే దాదాపు రూ. 168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. దీనికోసం ట్రంప్ ప్రభుత్వం సమర్థత విభాగం కృషి చేస్తుందని మస్క్‌పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన చర్యలు కూడా అందుకు అనుగుణంగానే కనిపిస్తున్నా యనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

సుప్రీం జడ్జిలకు విమానంలో వింత అనుభవం

కేసు విచారణలో వెల్లడించిన జస్టిస్ విశ్వనాథన్

న్యూఢిల్లీ, నవంబరు 28: సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కెవి విశ్వనాథన్, జస్టిస్ సూర్యకాంత్‌లకు ఇటీవల ఒక విమానప్రయాణంలో ఊహించని అనుభవం ఎదురైంది. ఒక జడ్జికుమారుడి పెళ్లికి హాజరైన కోయంబత్తూరు నుంచి ఢిల్లీ తిరిగి వచ్చేందుకు వారు విమానం ఎక్కారు. అయితే అదే విమానంలో ఇద్దరు మందు బాబులు కూడా ఉండటం ఆ న్యాయమూర్తులను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది. వారు విమానం ఎక్కింది ఆదివారం రాత్రికాగా మరుటిరోజు సోమవారం సుప్రీంకోర్టులో విచారణకు చాలాకేసులున్నాయి. దాంతో ఆ ఇద్దరు జడ్జిలు తమ ఐప్యాడ్లలో వివిధకేసులకు సంబందించి సన్నద్ధం కావాలని భావించారు. కోయంబత్తూరు నుంచి ఢిల్లీకి మూడుగంటలప్రయాణం కాగా ఈ సమయంకేసులగురించి సన్నద్ధమయ్యేందుకు ఉపయోగించాలని భావించారు. అయితే అదే విమానంలో ఇద్దరు మందుబాబులు మద్యం మత్తులో రచ్చచేసారు. ఒక మందుబాబు టాయిలెట్‌లోదూరితలుపేసుకున్నాడు. అరగంట నుంచి ఇతరప్రయాణీకులు తలుపులు తెరవాలని చెపుతున్నా ఆతడు లోపలే ఉండిపోయాడు. మరో మందుబాబు టాయిలెట్‌నుంచి బయటికి రావడంలేదు. ఫ్లైట్ అటెండెంట్ ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ విషయాన్ని పైలట్ ఇన్ కమాండ్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు తెలియచేసారు. ఆ విమానం చెన్నై ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన వెంటనే ఆ ఇద్దరు మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు ఆదివారం రాత్రి ఢిల్లీ వస్తున్న విమానంలో ఓ ప్రయాణీకుడు వృద్ధురాలిపట్ల అనుచితంగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో ఆవృద్ధురాలిపై మూత్ర విసర్జనచేసాడు. ఈ ఘటనపట్ల ఆ వృద్ధురాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. రెండేళ్ల కిందట దాఖలయిన ఈ పిటిషన్‌పై తాజా విచారణ సందర్భంగా జస్టిస్ విశ్వనాథన్ విమానంలో తమ అనుభవాన్ని వివరించారు.

మోడీని హత్యచేస్తామంటూ మహిళ బెదరింపుకాల్

ముంబయి,నవంబరు 28: ప్రముఖులను చంపేస్తామంటూ ఈమధ్యకాలంలో బెదిరింపు కాల్స్ ఎక్కువవస్తున్నాయి.ప్రత్యేకించి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్‌రూమ్‌కు ఈ కాల్స్ మరింత పెరిగాయి. ఈసారి ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీనే హత్యచేస్తామంటూ బెదిరింపు కాల్‌వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్‌చేస్తున్నట్లు ఒక మహిళ ముంబయి పోలీసులకు ఫోన్‌చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. దీనితో పోలీసులు అప్రమత్తం అయ్యారు. గురువారం ఉదయం ముంబయి పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఈఫోన్‌కాల్‌వచ్చింది. హత్యకు ఒక ఆయుధం కూడా సిద్ధంచేసుకున్నట్లు తెలిపింది. అప్రమత్తం అయిన పోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. ఫోన్‌కాల్‌ను ట్రేస్‌చేయగా 34 ఏళ్లమహిళత ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. కేసు నమోదుచేసుకున్న అంబోలి పోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. బెదిరింపులకు పాల్పడిన మహిళను అదుపులోకి తీసుకున్నారు.

సదరు మహిళపై గతంలో ఏం కేసులులేవని, ఆమెమానసిక అనారోగ్యంతో బాధపడుతూ ఉండవచ్చని పోలీసుల అనుమానం. ఇటీవలే బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌ను హత్య చేస్తామంటూ ముంబయి ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు వరుసగా బెదిరింపుకాల్స్ వచ్చిన సంగతి తెలిసిందే.

అదానీపై ఉభయసభల్లో అదే నిరసన

రేపటికి వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 28: పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అదానీ రగడతో వరుసగా మూడో రోజు కూడా వాయిదాపడ్డాయి. అదానీ కేసు వ్యవహారంతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ మసీదు సర్వేసందర్భంగా చెలరేగిన హింసపైనా చర్చలు జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీనితో చివరినిమిషం వరకూ ప్రయత్నించినా నిరసనలు తగ్గకపోవడంతో అటు లోక్‌సభ, ఇటు రాజ్యసభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. నాందేడ్, వయనాడ్ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులచేత ఎంపిలుగా ప్రమాణంచేయించిన వెంటనే తిరిగి మళ్లీ రభస ప్రారంభం అయింది.

కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర విపక్షాలన్నీ అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జాయింట్‌పార్ల మెంటరీ కమిటీ దర్యాప్తునకు ఆదేశించాలంటూ పట్టుబట్టారు. అలాగే ముందులోక్‌సభలో చర్చించాలని ఎంపిలుచేసిన డిమాండ్, నిరసనలు ఏవీ కూడా రికార్డుల్లోకి ఎక్కలేదు. కొందరు కాంగ్రెస్, సమాజ్‌వాది సభ్యులయితే స్పీకర్ వెల్‌లోకి దూసుకురాగా మరికొందరు తమ స్థానాలనుంచి లేచి నిలబడి నినాదాలుచేసారు. స్పీకర్ ఓంబిర్లా విపక్ష సభ్యులను ప్రశ్నోత్తరాల సమయం పూర్తి చేయాలని కోరినా సభ్యులు చర్చకు పెట్టాలని డిమాండ్‌తో సభా కార్యకలాపాలు సజావుగా సాగలేదు. తొలుత 12 గంటలవరకూ వాయిదా పడి మళ్లీప్రారంభం అయినా అదేపరిస్థితి కొనసాగడంతో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. అలాగేరాజ్యసభలో కూడా సభ్యుల తీరుపై ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. అదానీ గ్రూప్‌వ్యవహారంతో పాటు, మణిపూర్‌హింస, సంభాల్‌లో మసీదు సర్వే సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పట్టుబట్టింది. ఉదయంపూట చర్చలకు అజెండా ప్రవేశపెట్టిన వెంటనే ఆయనకు 16 నోటీసులు అందాయి. వాయిదా తీర్మానాలు కింద రూల్ 267 కింద ఈ తీర్మానాలు రావడంతో ఛైర్మన్ వాటన్నింటినీ తిరస్కరించారు. ఈనోటీసుల్లో అదానీ గ్రూపు, మతపరమైన హింస, మణిపూర్‌లో హింసపై చర్చలుజరగాలని పట్టుబట్టారు.

కీవ్‌కు మరింత ఆయుధ సాయం

జో బైడెన్ కీలక నిర్ణయం

వాషింగ్టన్, నవంబర్ 28: రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలోనే అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కీవ్‌కు మరింత ఆయుధ సాయం అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని రోజుల్లో అధికార పీఠం నుంచి వైదొలుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ మేరకు అమెరికా అధికారిక వర్గాలు అక్కడి మీడియాకు పేర్కొన్నాయి. ఉక్రెయిన్ కోసం దాదాపు 725 మిలియన్ డాలర్ల విలువ చేసే ఆయుధాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆ ప్యాకేజీలో ల్యాండ్ మైన్స్, డ్రోన్లు, ఫ్లింగర్ క్షిపణులతో పాటు హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్‌ను అందించనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అందులో క్లస్టర్ ఆయుధాలు సైతం ఉంటాయని వెల్లడించారు. అధ్యక్షుడు బైడెన్ జనవరిలో పదవీవిరమణ చేయనున్నారు. దీనికి ముందే ఉక్రెయిన్‌ను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనున్నట్లు అక్కడి సీనియర్ అధికారి వెల్లడించారు. ఇదిలా ఉండగా ప్రెసిడెన్షియల్ డ్రాడౌన్ అథారిటీ అని పిలిచే అధికార ఆయుధ నిల్వల కేంద్రంలో ఆయుధాలను ఇటీవల కాలంలో బైడెన్ ఎక్కువగా వినియోగించినట్లు తెలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో అమెరికా మిత్ర దేశాలకు సాయం చేసేందుకు పిడిఎలోనే ఆయుధాలను నిల్వ చేస్తారు.

మరోవైపు అమెరికా దశాబ్దాలుగా ల్యాండ్‌మైన్స్ తయారీని ఆపేసినట్లు ప్రకటిస్తూ వస్తోంది. అయితే ఉక్రెయిన్‌కు అందించేవి ఇప్పటికే తమ ఆయుధాగారాల్లో ఉన్న నిల్వలని అగ్రరాజ్యం వెల్లడిస్తుంది. సాధారణంగా యుద్ధం ముగిసిన తర్వాత మందుపాతరలు భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడమో అవయవాలు కోల్పోవడమో జరుగుతుంది.

కానీ ప్రస్తుతం అందిస్తున్న ల్యాండ్ మైన్స్ వాటంతటవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా తయారుచేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీటిల్లో బ్యాటరీ ఆధారంగా నాలుగు గంటలనుంచి రెండు వారాల వరకు మాత్రమే ఇవి యాక్టివ్‌గా ఉంటాయని పేర్కొంది. ఆ తర్వాత బ్యాటరీ జీవితకాలం ముగిసి వాటంతటవే నిర్వీర్యమైపోతాయట.

చైనా సైన్యంలో అవినీతి ఆరోపణలు..

రక్షణమంత్రి, ముఖ్య అధికారులపై కొరడా

బీజింగ్, నవంబరు 28: చైనాలో ఉన్నతస్థాయి మిలిటరీ అధికారిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. ఈ విషయాన్ని డ్రాగన్ రక్షణ శాఖ గురువారం వెల్లడించింది. ఈ అధికారి పేరు మియావో లి. ఆయన పొలిటికల్ వర్క్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గాఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఈ మిలిటరీ కమిషన్.. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ) కార్యకలాపాలను పర్యవేక్షిస్తోంది. గత యేడాది నుంచి అవినీతి ఆరోపణలపై పిఎల్ఎలో విస్తృతస్థాయి విచారణ జరుగుతోంది. దీనిలో భాగంగా ఇటీవల రక్షణమంత్రి డాంగ్ జున్‌ను ప్రశ్నించారు. ఇప్పటివరకు దాదాపు 9 మంది జనరల్స్ కొందరు రక్షణ రంగ ఎగ్జిక్యూటివ్‌లను నేషనల్ లెజిస్లేటివ్ బాడీ నుంచి తొలగించారని అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి. పిఎల్ఎ నౌకాదళ మాజీ చీఫ్ డాంగ్.. 2023 డిసెంబరులో రక్షణమంత్రిగా నియమితులయ్యారు. అంతకు ముందు లీ షాంగ్‌ఫూ రక్షణమంత్రిగా ఉన్నారు. ఆయన కొన్ని నెలల పాటు కనిపించకుండా పోయారు. తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించడంతో డాంగ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దశాబ్దం క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్.. దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేకమంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు.

ఇదిలాఉంటే.. తన విధానాలను నిరసించే వారిపై చైనాసర్కార్ ఉక్కుపాదంమోపుతుంటుంది. జిన్‌పింగ్ అధికారపగ్గాలు చేపట్టినప్పటినుంచి పారిశ్రామికవేత్తలనుంచి మంత్రుల వరకు చాలామంది అకస్మాత్తుగా అదృశ్యమతున్నారు. కొన్ని నెలలు, యేళ్లతరబడి వారి జాడ ఉండదు. చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్ కూడా అలాగే అదృశ్యమయ్యారు. అలీబాబా గ్రూప్‌ను స్థాపించి అపర కుబేరుడిగా ఎదిగిన జాక్‌మా.. 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లో పడ్డారు.

పరారీలో ఉన్న ఉగ్రవాది రువాండాలో అరెస్టు

ఇంటర్‌పోల్ సాయంతో భారత్‌కు తీసుకువచ్చిన ఎన్ఐఎ

న్యూఢిల్లీ, నవంబరు 28: నిషేధిత ఉగ్రవాద సంస్థలో కీలక భాగస్వామిగా చెపుతున్న ఉగ్రవాది సల్మాన్ రెహమాన్‌ఖాన్‌ను రువాండాలో గురువారం పోలీసులు అరెస్టుచేసారు. ఇందుకు సంబంధించి ఎన్ఐఎ ఆధ్వర్యంలో భారత్‌కు రప్పించేందుకు కసరత్తుప్రారంభించారు. సల్మాన్ బెంగళూరు జైళ్లలో ఉగ్రవాద కుట్రకేసులో నిందితుడుగా ఉన్నారు. ఉగ్రవాదులకు ఆయుధాలు సరఫరా,విద్వేషాలను రెచ్చగొట్టి యువతను ఉగ్రవాదంవైపు మళ్లించే కుట్రలుచేసాడని ఆరోపణలున్నాయి. రువాండా దేశ ఇన్వెస్టిగేషన్ బ్యూరో, ఇంటర్‌పోల్, నేషనల్ సెంట్రల్ బ్యూరోస్‌ల సంయుక్త దర్యాప్తుతో సల్మాన్‌ను రువాండా రాజధాని కిగాలిలో అరెస్టుచేసారు. గురువారమే ఆతడిని భారత్‌కు తీసుకురాగా ఎన్ఐఎ ఆతడిని అదుపులోకి తీసుకుంది. 2020తర్వాత ఎన్ఐఎ 17వసారి ఇలావిదేశాల్లో తలదాచుకుంటున్న ఉగ్రవాదు లను భారత్‌కు రప్పించగలిగింది. సల్మాన్‌ను బెంగళూరు జైలులో ఉంచారు. పోక్సో కేసులో ఆతడు జైలుశిక్ష పంపిస్తున్నాడు. 2018 నుంచి 2022 మధ్యకాలంలో జరిగిన ఈ కేసుకు సంబంధించి శిక్ష అనుభవించాలి. శిక్షపడిన మరో ఉగ్రవాది టి నసీర్‌కు చేరువయిన సల్మాన్ ఆతని పర్యవేక్షణలో ఉగ్రవాదంవైపు మళ్లాడు. జైలుగోడలమధ్యనే ఉగ్రవిభాగాన్ని స్థాపించేందుకు కుట్రలుచేసాడు. నసీర్‌ప్రేరేపణతోనే సల్మాన్ రాడికల్‌గా మారి ఉగ్రకార్యకలాపాల్లో నిమగ్నం అయినట్లు ఎన్ఐఎ తేల్చింది. సల్మాన్ కార్యకలాపాలను ఛేదిస్తున్న క్రమంలోనే ఆతడు భారత్‌నుంచి పరారయ్యాడు. రువాండాలో అరెస్టు అయ్యేంతవరకూ కూడా ఆతడు పోలీసుల కళ్లుగప్పి తిరుగుతూనే ఉన్నాడు.

బెంగళూరు ప్రిజన్స్ ఉగ్రకుట్రకేసును గతఏడాది అక్టోబరు 25న నమోదు చేసిన ఎన్ఐఎ ఉద్దేశ్యపూర్వకంగానే పరారయిన ఉగ్రవాదిగా ప్రకటించింది. యుఎపిఎ, ఆయుధ చట్టం, పేలుడు పదార్థాల నిరోధక చట్టాలను ఆతడిపై ప్రయోగించింది. ఇంటర్‌పోల్‌సాయంతో రెడ్‌కార్నర్ నోటీసులు కూడా జారీ చేయించింది. రువాండా అధికారులు ఈనోటీసుపైనే స్పందించి సల్మాన్‌ను అరెస్టుచేసిభారత అధికారులకు తెలిపారు. సల్మాన్ అరెస్టులో ఎన్ఐఎ, రువాండా నేషనల్ సెంట్రల్‌బ్యూరో, ఇంటర్‌పోల్‌లు సంయుక్తంగా పనిచేసాయి. ఈ ఏడాదిలోనే మొత్తం 26 మంది పరారీలో ఉన్న ఉగ్రవాదులను భారత్‌కు ఎన్ఐఎ తీసుకువచ్చింది. ఇంటర్‌పోల్ సాయంతోనే ఇవన్నీ సాధించింది. ఉగ్రవాదం, లైంగిక నేరాలువంటివి వీరిపై ఉన్నాయి. రైహాన్ అరబిక్కలాల్‌రిక్కల్‌ను మైనర్లపై నేరాలకు సంబంధించి సౌదీనుంచి భారత్‌కు తీసుకువచ్చారు. అదికూడా ఇంటర్‌పోల్ సాయంతోనే జరిగింది.

మహాత్మా జ్యోతిరావుఫూలేకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 28: మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఫూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో సిఎం రేవంత్‌తోపాటు సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

టెన్త్ పరీక్ష ఫీజు గడువు డిసెంబరు 5 వరకు పొడిగింపు

అపరాధ రుసుం రూ. 500తో 30 వరకు అవకాశం

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించడానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో.. గడువును మరోసారి పెంచారు. మొదట ఈ నెల 18 వరకు ఉన్న గడువును కాస్త.. 28 వరకు పొడిగించగా.. మరోసారి డిసెంబర్ 5 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకి 2025 మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకి సంబంధించిన ఫీజును ఈ నెల 18 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించడానికి మొదట అవకాశం కల్పించారు. ఆ తరువాత గడువును కాస్త ఈ నెల 28 వరకు పొడిగించారు. మరోసారి డిసెంబర్ 5 వరకు అవకాశం కల్పిసున్నట్టు కృష్ణారావు తెలిపారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెంబర్ 12 వరకు, రూ. 200 అపరాధ రుసుంతో డిసెంబర్ 19 వరకు.. అలాగే అపరాధ రుసుం రూ. 500తో డిసెంబర్ 30 వరకు అవకాశం కల్పించినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులకి అన్ని పరీక్షలకి రూ. 125గా ఫీజును నిర్ణయించారు. మూడు అంతకంటే తక్కువ సబ్జెక్టులకి రూ. 110, మూడు అంతకంటే ఎక్కువ సబ్జెక్టులకి రూ. 125గా నిర్ణయించారు. ఒకేషనల్ విద్యార్థులకి రెగ్యులర్ ఫీజుతోపాటు అదనంగా రూ. 60 చెల్లించాలి. రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది వరకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షలకి హాజరయ్యే అవకాశం ఉంటుంది.

సమావేశంలో అభివాదం చేస్తున్న మాజీ ఐఎఎస్ చిరంజీవులు, జాజుల శ్రీనివాస్‌గౌడ్, వకుళాభరణం కృష్ణమోహన్, మధుసూదనాచారి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

కులగణనలో సంచార జాతుల లెక్కలు తీసుకోవట్లేదు

హక్కుల సాధనకు సంఘటితంగా పోరాటం చేయాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: సంచారజాతులన్ని సంఘటితమైన తమ హక్కులను సాధించుకోవాలని వక్తలు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సంచార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, రాష్ట్ర అధ్యక్షులు తిపిరెశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఐఎఎస్ చిరంజీవులు, వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా మధుసూధనాచారి మాట్లాడుతూ అగ్రవర్ణాలకు ఓట్లు వేసి గెలిపించి వారిని గద్దెనెక్కించి తిరిగి వారినే అడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. సంచార జాతుల్లో 90 శాతం కులాలు స్వాతంత్రం వచ్చిన 77 సంవత్సరాల్లో చట్ట సభల్లో అడుగు పెట్టిన దాఖలాలు లేవన్నారు. జనాభాలో 12 శాతం ఉన్న సంచారజాతులు తలుచుకుంటే రాజ్యాలు మారుతాయన్నారు. మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సమగ్ర కులగణనలో సంచారజాతుల కోసం ఒక రోజు కేటాయించాలని, వారిని గణన చేయాలని కోరారు. ప్రభుత్వం సంచార జాతుల కోసం ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి డిగ్రీ వరకు ఉచిత విద్యనందించాలన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో ఎంతో మంది విద్యార్థులు పుష్పాయిజన్కు గురై ఆస్పత్రుల పాలవుతున్నారని, పలువురు మరణించారని, ప్రభుత్వ ఆస్పత్రిల్లో చేర్పిస్తే అందులో పెట్టే ఆహారంలోనూ పురుగులు ఉన్నాయన్న ఆరోపణలు వచ్చాయన్నారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కులగణనలో సంచార జాతుల లెక్కలే తీయడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని నిలబెట్టుకోవాలని, 42 శాతం బీసీలకు కేటాయించాలని, అలాగే పది శాతం రిజర్వేషన్లు సంచార జాతులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ మురళీ మనోహర్, బీసీ సమాజ్ నాయకులు బత్తుల సిద్దేశ్వర్, విశ్రాంత డీఎస్పీ గంగాధర్, సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు పిడికిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా పరిషత్‌లో ఎసిబి దాడి

రూ.5వేలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన ఎఇ

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : వరంగల్ జిల్లా పరిషత్‌లో గురువారం ఆవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు జరిపగా ఏఈ రూ.5వేలు లంఛం తీసుకుంటూ పట్టుబడ్డ సంఘటన చర్చనీయాంశం అయ్యింది. కాంట్రాక్ట్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం వర్ధన్నపేట మండలం కడారి గూడేనికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్‌ను డబ్బులు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా .. ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి పకడ్బందీ ప్రణాళిక రూపొందించారు. దీంతో మాజీ సర్పంచ్ సతీష్ హరిత కాకతీయ హోటల్‌లో లంఛం ఇస్తుండగా ఏసీబీ అధికారులు వెంటనే ఎఇ కార్తీక్‌ను పట్టుకుని జిల్లా పరిషత్ కార్యాలయంకు తరలించి విచారిస్తున్నారు.

అనుమతులను సైతం మార్చేసిన బిఆర్ఎస్

ఫ్యూయల్ ఇథనాల్‌కు కేంద్రం అంగీకరించగా న్యూట్రల్ ఆల్కహాల్, ఇండస్ట్రియల్ స్పిరిట్‌కు గత ప్రభుత్వం అనుమతి

ఇథనాల్ కంపెనీకి అనుమతులిచ్చి ప్రజలను మోసగించారు: సిఎంఒ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 28: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అక్కడి ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిందని తెలియజేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం సాయంత్ర ఓ ప్రకటన విడుదల చేసింది. పర్యావరణ శాఖ ఇచ్చిన అనుమతిని ఉల్లంఘించి నిబంధనలను తుంగలో తొక్కిందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ఫ్యూయల్ ఇథనాల్ కు అనుమతి ఇస్తే.. అదేమీ పట్టించుకోకుండా ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్, ఇండస్ట్రియల్ స్పిరిట్స్, అబ్సల్యూట్ ఆల్కహాల్ లాంటి.. అన్ని ఉత్పత్తులకు గత బిఆర్ఎస్ మంత్రివర్గం దర్జాగా అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. ఫ్యూయల్ ఇథనాల్ సాకు చూపించి ఏకంగా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మినహాయింపు పొందేందుకు ఈ కంపెనీ అడ్డదారులు అనుసరించిందన్నారు. కేంద్రం ఇచ్చిన పర్యావరణ అనుమతి ప్రకారం అక్కడి స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ) నుంచి ఈ కంపెనీ నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసి) తీసుకోవటం తప్పనిసరి. కానీ పీఎంకే డిస్టిలేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ స్థానికంగా అనుమతి తీసుకోకుండానే కాంపౌండ్ వాల్ నిర్మించిందన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అండదండలుండటంతో పర్యావరణ అనుమతుల నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించిందన్నారు. 22-10-2022న 600 లక్షల లీటర్ల ఇథనాల్ / ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్/ ఇండస్ట్రియల్ స్పిరిట్స్ / అబ్సల్యూట్ ఆల్కహాల్ తయారీకి రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసింది. అప్పటి ప్రభుత్వం రాష్ట్ర కేబినెట్ ఆమోదం లేకుండానే అత్యవసరం పేరిట ఆదేశాలు జారీ చేసిందన్నారు. 2022 డిసెంబర్ లో కేబినెట్ ఈ నిర్ణయాన్ని ర్యాటిఫై చేసిందని, ఇథనాల్ తయారీకి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతి తీసుకోవటం తప్పనిసరి అని చెప్పారు. ఇథనాల్ /ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ / ఇండస్ట్రియల్ స్పిరిట్స్ / అబ్సల్యూట్ ఆల్కహాల్ తయారీకి పీఎంకే డిస్టిలేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లెటర్ ఆఫ్ ఇండెంట్ తీసుకుంది. కానీ కేంద్ర పర్యావరణ శాఖకు "ఫ్యూయల్ ఎథనాల్" కోసమే దరఖాస్తు చేసింది. అక్కడ ప్రతిపాదించిన 300 కెఎల్‌పిడి సామర్థం మొత్తం "ఫ్యూయల్ ఎథనాల్" తయా రీకేనని కంపెనీ స్వీయ ధ్రువీకరణ పత్రం సమ ర్పిం చిందన్నారు. కంపెనీ సమర్పించిన స్వీయ ధ్రువీక రణ ఆధారంగా ఈ ఫ్యాక్టరీ బీ2 కేటగిరీకి వస్తుందని.. ప్రజాభిప్రాయ సేకరణ నుంచి మినహాయించారు. 24-02-2023న కేంద్ర పర్యావరణ శాఖ "ఫ్యూయల్ ఇథనాల్" ఉత్పత్తికి మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ... అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 01-04-2023న ఈ ఫ్యాక్టరీకి ఇచ్చిన లెటర్ ఆఫ్ ఇండెంట్లో ఫ్యూయల్ ఇథనాల్‌కు పరిమితం కాలేదు. మిగతా ఉత్పత్తులన్నీ జోడించిన లెటర్ ఆఫ్ ఇండెంట్‌ను మరోసారి జారీ చేసింది. కేంద్ర పర్యావరణ శాఖ కేవలం "ఫ్యూయల్ ఇథనాల్" ఉత్పత్తికి మాత్రమే అనుమ తి ఇచ్చింది. కానీ పీఎంకే డిస్టిలేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దానికి పరిమితం కాకుండా, కొత్త లెటర్ ఆఫ్ ఇండెంట్‌ను చూపించి 07-06-2023న ఇథనాల్/ ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్/ ఇండస్ట్రియల్ స్పిరిట్స్/ అబ్సల్యూట్ ఆల్కహాల్ ఉత్పత్తుల తయా రీ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకుందని వివరించారు. పర్యా వరణ అనుమతి ప్రకారం అక్కడి స్థానిక సంస్థల (గ్రామ పంచా యతీ లేదా మున్సిపాలిటీ) నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకోవటం తప్పనిసరి. కానీ పీఎంకే డిస్టిలే షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ స్థానికంగా అను మతి తీసుకోలేదు. పర్యావరణ అనుమతుల నిబంధ నలను ఉల్లంఘించింది. ప్రభుత్వం ఇచ్చిన లెటర్ ఆఫ్ ఇండెంట్ ఆధారంగా 15-06-2023న ఇరిగేషన్ డిపా ర్టుమెంట్ ఆదిలాబాద్ చీఫ్ ఇంజనీర్ విభాగం నీటి కేటా యింపులకు అనుమతిఇచ్చింది. 7-12-2023కుముందే టిఎస్ ఐపాస్ ద్వారా కంపెనీకి అనుమతులు జారీ అయ్యాయి.

రూ.200కోట్లు పెట్టుబడి పెట్టనున్న బన్యన్ నేషన్

మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమతో సర్క్యులర్ ఎకానమీ (వృత్తాకార ఆర్థిక వ్యవస్థ)కి తోడ్పడుతున్న అంకుర సంస్థ బన్యన్ నేషన్ రూ.200 కోట్ల పెట్టుబడితో భారీ విస్తరణ చేపట్టేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం సంస్థ ప్రతినిధులు సచివాలయంలో మంత్రిని కలిసిన అనంతరం ఆయన వివరాలు తెలిపారు. ప్రస్తుతం పటాన్‌చెరువు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో 15 వేల టన్నుల వార్షిక సామర్థంతో బన్యన్ నేషన్ రీ సైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తున్నది. దీనిని 45 వేల టన్నులకు విస్తరించడానికి ఏర్పాట్లు చేసుకుంటుందని తెలిపారు. విస్తరణ పూర్తయితే మరో 500 మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్‌ను ఈ సంస్థ యూనిలివర్, టాటా మోటార్స్ లాంటి పెద్ద కంపెనీలకు విక్రయిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. రూ.100 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న బన్యన్ నేషన్ లాభాల్లో నడుస్తోందని, కొత్త ప్లాంట్ల ఏర్పాటు కోసం వారు మరికొంత భూమిని అడుగుతున్నారని, దీనిపై టిజిఐఐసి నిర్ణయం తీసుకుంటుందన్నారు.

ఈ సమావేశంలో ఐటి సలహాదారు సాయికృష్ణ, టిజిఐఐసి సిఇఒ వి.మధుసూదన్, బన్యన్ నేషన్ సిఇఒ



మణి వాజపేయి, సిఓఓ రాజ్‌కిరణ్ మదనగోపాల్‌లు పాల్గొన్నారు.

దేశంలో కులగణనను చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ

ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి, సిడబ్ల్యుసి సభ్యురాలు దీపాదాస్‌మున్షి

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త : దేశంలో కుల గణనను చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి, సిడబ్ల్యుసి సభ్యురాలు దీపాదాస్‌మున్షి అన్నారు. రాజ్యసభ మాజీసభ్యుడు వి.హను మంతరావు ఆధ్వర్యంలో గురువారం అంబర్‌పేట్ అలీ కేఫ్ చౌరస్తాలోని మహాత్మాజ్యోతిరావుఫూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీపాదాస్‌మున్షి మాట్లాడుతూ కుల గణనతోనే అన్ని వర్గాలు అభివృద్ధి సాధ్యమన్నారు. మహాత్మా జ్యోతిరావుఫూలే, సావిత్రిబాయిఫూలే సామాజిక సంస్కరణలకు కృషి చేశారని గుర్తుచేశారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్నివర్గాల ప్రజల మధ్య వర్గవైషమ్యాలను రెచ్చగొడుతోందని విమర్శించారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లలో కెసిఆర్ ప్రభు త్వం చేయలేని ఉద్యోగాలు, ఉపాధికల్పన, రైతురుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం యేడాదిలోనే చేసి చూపించిందన్నారు. మా జీ ఎంపి వి.హను మం తరావు మాట్లాడుతూ ప్రభు త్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం గా నిలుస్తుందని తెలిపారు.

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడు తూ ఐదెక రాలలో ఫూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ రోహిన్‌రెడ్డి, రాష్ట్ర ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, పిసిసి ప్రధాన కార్య దర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, బొల్లు కిషన్, పిసిసి కార్యదర్శులు లక్పతి యాదగిరిగౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, పుల్ల నారాయణ స్వామి, దిండి రాంబాబు, గరిగంటి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్, షేక్ జమీన్, కోటం అనిల్‌రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుఫూలే విగ్రహం వద్ద ఆయనకు నివాళులర్పిస్తున్న దీపాదాస్ మున్షి, మహేష్‌కుమార్‌గౌడ్, వి.హనుమంతరావు తదితరులు

మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా పోరాడిన సంఘ సంస్కర్త

బిసి కమిషన్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి కార్యక్రమాలు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వ హించారు. అందులో భాగంగా ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటిం చారు. జి. నిరంజన్ మాట్లాడుతూ.. జ్యోతి రావు పూలే సంఘసంస్కర్త అని, అంట రాని తనం మరియు కులవివక్ష నిర్మూలన కి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ప్రధానంగా మహిళ లకు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అం దిం చడంలో ఆయన చేసిన కృషి చాలా గొప్ప దన్నారు. పూలే వర్ధంతి కార్యక్రమంలో కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు, డిప్యూటీ డైరెక్టర్, శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పూలే ఆశయాలను అం దరూ ఆచరించదగినవని వక్తలు పేర్కొన్నారు.

నాచారంలో అతిపెద్ద హైపర్‌మార్ట్ వాల్యూజోన్

లాంఛనంగా ప్రారంభించిన సినీనటుడు బాలకృష్ణ

నాచారంలో వాల్యూజోన్ హైపర్ మార్కెట్‌ను గురువారం జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సినీనటుడు బాలకృష్ణ తదితరులు

హైదరాబాద్ (నాచారం), నవంబరు 28, ప్రభాత వార్త: పటాన్‌చెరులో విజయం సాధించిన హైపర్ మార్ట్.. వాల్యూజోన్ గురువారం నాచారంలో ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైంది. వాల్యూ జోన్ హైపర్‌మార్ట్ ఆలోచన పి.వెంకటే శ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగంత పి.సత్యనారాయణది. మారుతున్న రిటైల్ ఫార్మాట్‌ను రూపొం దించాలనే లక్ష్యంతో ఇక్కడ ప్రారంభమైంది. ఫ్యాషన్, కిరాణ సరుకులు, ఫుట్‌వేర్, లగేజీ, ఫర్నిషింగ్, స్టేషనరీ, సాధారణ సరుకుల తోపాటు ఇందులో ప్రపంచ, భారతీయ బ్రాండ్లను వినియో గదారులకు అందించే లక్ష్యంతో ఇక్కడ అతిపెద్ద హైపర్ మార్ట్.. వాల్యూ జోను ప్రారంభించారు. వాల్యూజోన్‌ను ప్రారం భించిన అనంతరం నటుడు, రాజకీయ నాయ కుడు బాలకృష్ణ మాట్లా డుతూ వాల్యూ జోన్ కచ్చితంగా గొప్ప రిటైల్ ఫ్యామరట్ అన్నారు. దీని ఉత్పత్తుల శ్రేణి, షాపింగ్ అనుభవం సాటిలేని రీతిలో హైదరాబాద్‌కు గర్వకారణంగా మారుతుందన్నారు. నాచారంలో రోజువారీ అన్ని అవసరాలు, ప్రత్యేక సందర్భాల కోసం వన్‌స్టాప్ ఫ్యామిలీ షాప్, ఫ్యాషన్, నిత్యావసర సరు కుల, సాధారణ వస్తువులపై 365 రోజులు అద్భుతమైన ఆఫర్లను అందిస్తుందన్నారు.

హైదరాబాద్ రిటైల్ ప్రపంచంలో ముందుం టుందన్నారు. వాల్యూజోన్ హైదరాబాద్‌లో బయట వలు ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. సాంకేతికంగా తెలుగువాళ్లు అంతా ఒక్కటే అన్నారు. అన్ని దేశాల్లో తెలుగువారు రాణిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి అవసరమైన ప్రతి వస్తువు ఇక్కడ దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణను చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. ఎంబిబిఎస్ విద్యా ర్థులకు చేయూత నిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఈ సందర్భంగా బాలకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, ముత్యంరెడ్డి, భూపాల్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ లెక్చరర్ల సెలెక్టెడ్ అభ్యర్థుల జాబితా

వెబ్‌సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల వివరాలు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలకి సంబంధించి ఎంపికైన అభ్యర్థుల ఫలితాలను కమిషన్ గురువారం ప్రకటించింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం కమిషన్ నోటిఫికేషన్ నంబర్ 20-2022ను డిసెంబర్ 7, 2022న జారీ చేసింది. ఇందుకు సంబంధించిన వివిధ సబ్జెక్టులలో ఎంపికైన అభ్యర్థుల లిస్టును కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సంక్షోభ హాస్టళ్లుగా మారిన సంక్షేమ హాస్టళ్లు

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలుబడిలో సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షోభ హాస్టళ్లుగా మారిపోయాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హోం, సోషల్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, మున్సిపల్ ఇలా ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్ని సిఎం రేవంత్‌రెడ్డి దగ్గరే ఉంచుకున్నారని అన్నారు. పరిపాలన గాలికొదిలేసి మహారాష్ట్ర, ఢిల్లీ పర్యటనలతో టైం వెల్లదీస్తున్నారంటూ మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ గురుకుల పాఠశాలల్లో 51 మంది విద్యార్థులు చనిపోయారని, 23 మంది అభశుభం తెలియని విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. 10 మంది అనుమానాస్పద స్థితిలో మరణించారని, నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో, 14 మంది అనారోగ్యంతో చనిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 886 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయినట్లు తెలిపారు. రాష్ట్రంలో 38 గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయయన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి సోనియా కుటుంబానికి ఊడిగం చేసుకోవడమే తప్పితే పేద ప్రజల గురించి ఆలోచించే సోయిలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం యేడాది పాలన పూర్తయింది. ఇప్పటివరకు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్నీ రేవంత్ రెడ్డి దగ్గరే ఉంచుకున్నారు. సంక్షేమ హాస్టళ్లలో ప్రతిపక్షాలు కుట్రచేసి పిల్లల్ని చంపేస్తున్నరంటూ మంత్రి సీతక్క మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల మీద నెపం నెట్టి రాజకీయ లబ్ధిపొందాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. పిల్లలు చనిపోయేంతవరకు వస్తుంటే ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఎక్కడికి పోయింద న్నారు. తెలంగాణ చరిత్రలో ఎన్నడు లేనంతగా సిఎం రేవంత్ సొంత జిల్లా నారాయణపేటలోని ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే మూడుసార్లు ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో కమలం లేదు.. బిఆర్ఎస్ కారు స్టీరింగ్ కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉందన్నారు. ఈ మీడియా సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మరో 14 పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు స్లాట్ల కేంద్రాలు

ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ

హైదరాబాద్ నవంబరు 28, ప్రభాతవార్త: పాస్‌పోర్టు సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని 14 పోస్టాఫీస్ సేవా కేంద్రాలలో స్లాట్‌లను పెంచబోతున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ అన్నారు. గురువారం హైదరా బాద్‌లోని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కేంద్ర కార్యాల యంలో చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పివిఎస్.రెడ్డి అధ్యక్షతన పోస్ట్‌ఆఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రాలు, పోస్ ఆఫీస్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాల వద్ద వినియోగ దారుల సేవలను మెరుగుపర్చడానికి తెలంగాణ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ సంయుక్త సమావేశం జరిగింది.

ఈ విషయంలో అవగాహన కలిగించడంతో పాటు పోస్ట్‌ఆఫీస్ పాస్‌పోర్ట సేవా కేంద్రాల వద్ద సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రచార సామాగ్రిని ప్రదర్శిస్తా మన్నారు.

డాక్టర్ పివిఎస్.రెడ్డి మాట్లా డుతూ ఆధార్ విషయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 265 పాస్ట్ ఆఫీస్‌లలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రా లను పూర్తిస్థాయిలో పనిచేసేలా చేయడానికి యుఐడిఏఐ పేర్తి సహాయాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు.

సమావేశంలో పాల్గొన్న ప్రాంతీయ పాస్‌పో

ప్రజాపాలనలో ఆరోగ్యంపై స్పెషల్ ఫోకస్

నిధుల కేటాయింపు, నియామకాలపై ప్రత్యేక దృష్టి

వైద్యారోగ్య శాఖకు పట్టం : సిఎంఒ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 28: పదేళ్ల పాటు వైద్యారోగ్య శాఖకు పట్టిన గ్రహణాన్ని ప్రజా ప్రభుత్వం తొలగించిందని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన మరుక్షణం నుంచే ప్రజారోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ చూపించారని ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపింది.గతంలో ఎన్నడూ లేని విధంగా నిధుల కేటాయింపుతో పాటు నియామకాలపైనా దృష్టి సారించారని, అధికారం చేపట్టిన 48 గంటల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రెండింతలు చేశారని పేర్కొన్నారు. తొలి ఏడాదిలోనే వైద్యారోగ్య శాఖలో నియామకాలు,నూతన వైద్య, నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల మంజూరు, సీట్లు, బెడ్ల పెంపు లాంటి ఇతర కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డుల జారీ పైలెట్ ప్రాజెక్టును చేపట్టింది.ఈ కార్డులతో రాష్ట్ర హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 2014 నుంచి 2023 అక్టోబర్ వరకూ గత ప్రభుత్వం నెలకు సగటున రూ.52 కోట్లు ఖర్చు చేస్తే, 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకూ నెలకు సగటున రూ.76 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేసిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని, 11 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఆరోగ్యశ్రీ చికిత్సల ధరల పెంపు సమస్యను 6 నెలల్లో పరిష్కరించిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే 1,375 వైద్య చికిత్సల ధరలను సుమారు 20 శాతం వరకూ పెంచిందని, కొత్తగా 163 రకాల చికిత్సలను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకొచ్చిందని, మొత్తం ఆరోగ్యశ్రీ చికిత్సల సంఖ్య 1,835కి పెరిగిందన్నారు. న్యూక్లియర్ మెడిసిన్, ఇంటర్‌వెన్షనల్ రేడియాలజీ వంటి ఖరీదైన వైద్య సేవలను సైతం ఆరోగ్యశ్రీ పేషెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన చికిత్సల కోసం అదనంగా రూ.487.29 కోట్లను ఆరోగ్యశ్రీ కోసం కేటాయించామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ఆరోగ్యశాఖలో 7,750 పోస్టులను భర్తీ చేసిందన్నారు. మెడికల్ అండ్ హెల్త్ నర్సింగ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ఎంహెచ్ఎస్ఆర్‌బీ) ద్వారా మరో 6,494 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మరో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, 1,690 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) పోస్టులు, 308 ఫార్మసిస్ట్ (ఆయుష్) పోస్టుల భర్తీకి త్వరలోనే ఎంహెచ్ఎస్ఆర్‌బీ నోటిఫికేషన్లు ఇవ్వనున్నదన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల కాలంలోనే 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అతి తక్కువ కాలంలోనే ములుగు, గద్వాల్, నర్సంపేట్, నారాయణపేట్, మెదక్, కుత్బుల్లాపూర్, మహేశ్వరం, యాదాద్రిలో కాలేజీలు, హాస్పిటళ్లను ఏర్పాటు చేసిందన్నారు. జాతీయ వైద్య కమిషన్‌ను, కేంద్ర ఆరోగ్యశాఖను ఒప్పించి మెప్పించి కాలేజీలకు అనుమతులు తీసుకొచ్చిందన్నారు. ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున, మొత్తం 400 ఎంబీబీఎస్ సీట్లు రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ 400 సీట్లతో కలిపి రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3,690 నుంచి 4,090కి పెరిగిందన్నారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో 50 ఎంబీబీఎస్ సీట్లతో మెడికల్ కాలేజీ, 50 సీట్ల కెపాసిటీతో ఫిజియోథెరపీ కాలేజీ, 30 సీట్ల కెపాసిటీతో పారామెడికల్ కాలేజీల ఏర్పాటుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందన్నారు. 2025-26లో ఈ కాలేజీల్లో విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చేందుకు, ఆరోగ్యశాఖ అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు.కొడంగల్‌లో 50 బెడ్ల హాస్పిటల్‌ను, 220 బెడ్ల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసింది.ఈ హాస్పిటల్‌లో స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. మంచిర్యాలలో 600 బెడ్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మంజూరు చేశారు. ఇటీవలే మంత్రులు ఆ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ బిల్డింగ్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ భవనాల నిర్మాణం కోసం రూ.204.85 కోట్లను ప్రజా ప్రభుత్వం కేటాయించిందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో నర్సింగ్, పారామెడికల్ కాలేజీల ఏర్పాటుకు ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. ఏడాది కాలంలోనే 16 నర్సింగ్ కాలేజీలను, 28 పారామెడికల్ కాలేజీలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఒక్కో నర్సింగ్ కాలేజీలో 60 బీఎస్సీ సీట్ల చొప్పున మొత్తం 960 సీట్లు ఈ అకడమిక్ ఇయర్ నుంచే విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒక్కో పారామెడికల్ కాలేజీలో 60 సీట్ల చొప్పున, 28 కాలేజీల్లో ఏడాదికి 1,680 మంది విద్యార్థులు పారామెడికల్ కోర్సులను అభ్యసించబోతున్నారు.

అధునాతనంగా రూ.2 వేల కోట్లతో ఉస్మానియా నూతన ఆసుపత్రికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, గోషామహల్‌లో సుమారు 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఉస్మానియా దవాఖాన నిర్మించాలని నిర్ణయించామన్నారు. నూతన ఆసుపత్రి కోసం పోలీస్ శాఖ నుంచి ఆరోగ్యశాఖకు భూబదలాయింపు ప్రక్రియ పూర్తయిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేశామని, ఇప్పటికే అందుబాటులో ఉన్న 20 డయాలసిస్ సెంటర్లలో అదనంగా 89 డయాలసిస్ మిషన్లను పేషెంట్లకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. డయాలసిస్ పేషెంట్లకు అవసరమైన సర్జరీలు చేయడానికి, సుమారు రూ.33 కోట్లతో వాస్క్యులర్ సెంటర్లను మంజూరు చేశామన్నారు. మాతృత్వం కోసం పరితపిస్తున్న దంపతులకు అండగా నిలిచేందుకు రూ.లక్షల ఖరీదైన ఐవీఎఫ్ సేవలను ఉచితంగా అందజేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ హాస్పిటల్‌లో ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని, పేట్లబుర్జు దవాఖాన, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ హాస్పిటల్, వరంగల్ ఎంజీఎంలోనూ ఐవీఎఫ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో, ఇతర ఎమర్జన్సీ సమయంలో బాధితుల ప్రాణాలు కాపాడుకునేలా రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 74 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సుమారు రూ.వెయ్యి కోట్లతో రెండు సంవత్సరాల్లో ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. అన్ని ప్రభుత్వ టీచింగ్ హాస్పిటళ్లలో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, గాంధీ, ఉస్మానియా, ఎంజీఎంలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసి, ఆ తర్వాత దశలవారీగా అన్ని టీచింగ్ హాస్పిటళ్లలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇంతకు ముందు సేవలు అందని మండలాల్లో సేవలు అందించేందుకు గానూ రూ.30 కోట్లతో 222 నూతన అంబులెన్సును ప్రభుత్వం అందించనున్నామని, 136 నూతన 108 అంబులెన్స్‌ల్లో గిరిజన ప్రాంతాలకు 45కు కేటాయించనున్నారు.

సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్‌పై టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త: రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు తదితర వాటిల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. గురుకులాల్లో అసలు ఫుడ్ పాయిజన్ ఎలా జరుగుతుందో, అందుకు గల కారణాలు ఏమటిదనే వాటిపై నిగ్గు తేల్చేందుకు ఈ టాస్క్‌ఫోర్స్ పనిచేయనుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్‌లో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరక్టర్, జిల్లా స్థాయి అధికారికి ఈ కమిటీలో స్థానం కల్పించింది. సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లు, అంగన్వాడీలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షించనుంది. ఫుడ్ పాయిజన్ జరిగిందుకు గల కారణాలను తేల్చడంతోపాటు, అందుకు బాధ్యులైన వారిని కూడా గుర్తించనుంది.

పాఠశాల ఫుట్ సేఫ్టీ కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉంటారని ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వంట చేసే ముందు కిచెన్ పరిశీలించి పరిశుభ్రత నిర్ధారించాలని స్పష్టం చేశారు. అలాగే ఆహారాన్ని ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని ఉత్తర్వులో వెల్లడించారు. ఈ మేరకు అన్నింటిలోనూ ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.

ఇథనాల్ కంపెనీలో మాకు వాటాలు లేవు.. నిరూపిస్తే వాళ్లకే రాసిస్తా

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు28: అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకే కాంగ్రెస్ నేతలు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీమంత్రి తలసాని తెలిపారు. ఇథనాల్ కంపెనీతో తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇథనాల్ కంపెనీతో నాకొడుకు సాయి కిరణ్‌కు ఎలాంటి సంబంధం లేదునా కుటుంబ సభ్యులకు సంబంధం ఉన్నట్లు నిరూపిస్తే, కంపెనీ వాళ్ళకే రాసిస్తానని సవాల్ చేశారు.ఇథనాల్ కంపెనీపై ఎక్కడంటే అక్కడ చర్చకు సిద్ధమన్నారు.సందర్భం వచ్చినప్పుడు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తోన్న వారికి నేనేంటో చూపిస్తానన్నారు. ఏపీలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు రాజమండ్రి దగ్గర నాకుమారుడు ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని,2016 లో దానికి రాజీనామా చేశారన్నారు.అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీకి పర్మిమిషన్లతో నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు.కంపెనీ పెట్టించే వాళ్ళం మేమే అయితే, రైతులను మేమెందుకు రెచ్చగొడుతాం అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని పేర్కొనడం విడ్డూరమన్నారు.ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం అన్న విషయం కూడా తెలుసుకోరా?బాధ్యతగల పదవిలో ఉన్నవారు ఆచీతూచీ ఆరోపణలు చేయాలని సూచించారు.ప్రజల సమస్యను పరిష్కరించకుండా.. కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు.నన్ను, బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. లగచర్ల సహా.. ప్రతిదానిలో కాంగ్రెస్ ప్రభుత్వం అబాసు పాలవుతుందని,లేనివి ఉన్నట్లు చెప్పటం దుర్మార్గమైన విషయమన్నారు.

నేడు హైదరాబాద్‌లో దీక్షా దివస్

శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

హైదరాబాద్‌లో ఖేలో ఇండియా - 2026 పోటీలు

రాష్ట్ర విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్రం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు28: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఖేలో ఇండియా - 2026 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వచ్చే ఏడాది నిర్వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసినా.. 2025లో బీహార్‌లో నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించారు. ఈ క్రమంలో 2026లో హైదరాబాద్‌లో నిర్వహించేందుకు కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్‌సుఖ్‌సింగ్ మాండవియా సానుకూలంగా స్పందించి సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి తెలిపారు. రాతపూర్వక విజ్ఞప్తిని జితేందర్‌రెడ్డి గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రికి అందజేసి వివరించగా ఆయన స్పష్టతను ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో మన దేశానికి క్రీడారంగంలో గుర్తింపు, పేరు ప్రఖ్యాతులు వచ్చేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని సిఎం రేవంత్ చేసిన వినతికి కేంద్రం స్పందించింది. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నందుకు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణతో పాటు భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అవగాహనతో ఉన్నదని జితేందర్ రెడ్డి గుర్తుచేశారు కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో జితేందర్ రెడ్డితో పాటు ఎంపీలు డాక్టర్ మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

మూసీ పునరుజ్జీవానికి మేం వ్యతిరేకం కాదు

ఆ పేరుతో రియల్ ఎస్టేట్‌కు వ్యతిరేకం: హరీశ్‌రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 28: మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని బిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని ప్రశ్నించారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని, చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు.

పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు.

280 కుటుంబాల ఇండ్లను కూల్చేశామని అంటున్నారని, ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు.

బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదన్నారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

అవాస్తవాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు.

ఆర్జీవి ముందస్తు బెయిలుపై విచారణ డిసెంబరు 1కి వాయిదా

విజయవాడ, నవంబరు28, ప్రభాత వార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై సామాజిక మాధ్యమాలలో అనుచిత, అసభ్యకర పోస్టర్లు పోస్ట్ చేసిన వ్యవహారంలో ఇకపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా ఆదేశించాలని కోరుతూ రాంగోపాల్ వర్మ దాఖలుచేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను హైకోర్ట్ సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని, విచారణను వాయిదా వేయాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. అభ్యర్థనను అంగీకరించిన న్యాయమూర్తి విచారణ సోమవారానికి వాయిదా వేశారు. ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారంటూ ఆర్జీవీ తరపు న్యాయవాదుల వాదనలు వినిపించారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నెల రోజుల క్రితం ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఆర్జీవీపై కేసు నమోదైంది. ఆ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలంటూ ఒంగోలు గ్రామీణ పోలీసులు తొలుత హైదరాబాద్‌లోని ఆర్జీవీ కార్యాల యంలో నోటీసులు అందజేశారు. ఆ తరువాత ఈ నెల 19వ తేదీన ఒంగోలు గ్రామీణ సీఐ శ్రీకాంత్‌బాబు ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉండగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు తిరస్కరించడంతో వారం రోజులు సమయం కావాలంటూ దర్యాప్తు అధికారికి వాట్సాప్ ద్వారా సందేశం పంపించారు ఆర్జీవీ. అనంతరం ఈ నెల 25వ తేదీన విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. అయితే దానికి కూడా హాజరు కాకపోగా అప్పటి నుంచి ఇప్పటి వరకూ పోలీసులకు కన్పించకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. నేతల పోలికలతో ఉన్న నటులతో ఓ పార్టీకి అనుకూలంగా సినిమాలు తీయడమే కాకుండా వాటి ప్రమోషన్ కోసం అప్పటి విపక్ష నేతలైన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌లపై ఆర్జీవీ అనుచిత వ్యాఖ్యలు చేసారు.

కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్న రైల్వే శాఖ

రాష్ట్ర విజభన హామీల్లో మరో హామీని నెరవేర్చే దిశగా కేంద్రం అడుగులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు28: తెలంగాణకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర విభజన హామీలలో మరో హామీని కేంద్రం నెరవేర్చింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం అక్కడ ఉన్నటువంటి ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అప్‌గ్రేడ్ చేయాలని 2023 జులై 5న ద. మ రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లెటర్ రాసింది. అప్‌గ్రేడ్ చేసినటువంటి యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌లు తయారు చేసేందుకు వీలుగా యూనిట్‌ని అభివృద్ధి చేయాలని ఈ ఏడాది(2024) సెప్టెంబరు 9న రైల్వే బోర్డు ఆదేశాలు జారీచేసింది. కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ప్లాన్‌ను రూపొందించాలని ఈ మేరకు రైల్వే బోర్డు సూచించింది. విభజన హామీల అమలుపై తెలంగాణ రాష్ట్ర అధికారులు, కేంద్ర అధికారులతో హోం శాఖ నిర్వహించిన భేటీలో ఈ విషయం వెల్లడైంది.

2025 యేడాదికి సాధారణ, ఐచ్చిక సెలవుల జాబితా ఖరారు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 28: 2025 ఏడాదికి సాధారణ, ఐచ్చిక సెలవుల జాబితాను రాష్ట్ర హైకోర్టు ఖరారు చేసింది. 2025లో వేసవి సెలవులతో పాటు పండుగ సెలవులు, ఐచ్చిక సెలవుల జాబితాను హైకోర్టు ప్రకటించింది. గురువారం ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ నోటిపై చేసినట్లు ప్రకటించారు. ఇందులో 26 సాధారణ సెలవులు, 5 ఇతర సెలవులు, 12 ఐచ్చిక సెలవులు, సంక్రాంతికి రెండు రోజులు, వేసవి సెలవులు 30 రోజులు, దసరా సెలవులు 5 రోజులు ఉన్నాయి.

పండుగలు	తేదీ
న్యూ ఇయర్ డే	01-01-2025
భోగి	13-01-2025
సంక్రాంతి	14-01-2025
కనుము	15-01-2025
రిపబ్లిక్ డే	26-01-2025
మహాశివరాత్రి	26-02-2025
హోలీ	14-03-2025
ఉగాది	30-03-2025
రంజాన్	31-03-2025
జగ్జీవన్‌రామ్ జయంతి	05-04-2025
శ్రీరామ నవమి	06-04-2025
అంబేద్కర్ జయంతి	14-04-2025
గుడ్ ఫ్రైడే	18-04-2025
బక్రీద్	07-06-2025
మొహర్రం	06-07-2025
బోనాలు	21-07-2025
ఇండిపెండెన్స్ డే	15-08-2025
శ్రీకృష్ణ అష్టమి	16-08-2025
వినాయక చవితి	27-08-2025
ఈదన మిలాదున్ నబీ	05-09-2025
బతుకమ్మ పండుగ	21-09-2025
దుర్గాష్టమి	30-09-2025
మహార్ణవమి	01-10-2025
విజయ దశమి	02-10-2025
నరక చతుర్ది	20-10-2025
దీపావళి	21-10-2025
స్పెషల్ హాలిడే	22-10-2025
కార్తీక పూర్ణిమ	05-11-2025
క్రిస్టిమస్	25-12-2025
క్రిస్టిమస్ 2వ రోజు	26-12-2025

గచ్చిబౌలిలో ప్లాటు కబ్జాకు యత్నం

రాయదుర్గం భగీరథ చెరువులో మట్టి డంపింగ్

సంధ్య, శ్రీధర్‌రావుపై మరో రెండు కేసులు నమోదు

భగీరథ చెరువులో మట్టిపోసి చదును చేసిన దృశ్యం

హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 28, ప్రభాతవార్త: సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండి సరనాల శ్రీధర్‌రావు మీద మరో రెండు కేసులు నమోదయ్యాయి. గచ్చిబౌలిలో ఓ ప్లాటులోకి అక్రమంగా చొరబడి, అందులో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేసి ప్లాటు కబ్జాకు యత్నించడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఖాజాగూడ భగీరథమ్మ చెరువులో మట్టి డంపింగ్ చేసి చెరువును పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ ఇరిగేషన్ అధికారులు పిర్యాదు చేయడంతో రాయదుర్గం పోలీసులు శ్రీధర్‌రావు మీద కేసు నమోదు చేశ

వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో..
భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ చరిత్ర

ఢిల్లీ: ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆటగాడు 18 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ డి.గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ట్రోఫీ గెలుచుకునే లక్ష్యం దిశగా కీలక ముందడుగు వేశాడు. మూడో రౌండ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. చైనా ఆటగాడు డింగ్ లిరెన్‌పై గుకేశ్ తొలిసారి విజయం సాధించాడు. ఈ గెలుపుతో కీలక మైలురాయి అందుకున్నాడు. ఛాంపియన్‌షిప్‌లో మూడు గేమ్‌ల తర్వాత ఇద్దరి స్కోరు 1.5 పాయింట్లతో సమయం అయింది. తొలి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత, గుకేశ్ అద్భుతంగా పుంజుకున్నాడు. మ్యాచ్‌లో 120 నిమిషాల్లో 40 ఎత్తులు వేయాల్సి ఉంటుంది. ప్రారంభంలోనే డిండ్ చాలా సమయం తీసుకున్నాడు. దీంతో క్లిష్టమైన మిడిల్‌గేమ్ పొజిషన్‌లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. గుకేశ్ వేగంగా, కచ్చితమైన ఎత్తులు వేస్తూ తన ప్రత్యర్థిపై మరింత ఒత్తిడి పెంచాడు. చివరికి డింగ్ కేవలం రెండు నిమిషాల్లో తొమ్మిది ఎత్తులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో గుకేశ్ మరింత వ్యూహాత్మక ఎత్తులతో ఇబ్బందులు సృష్టించాడు. డింగ్ తన 37వ ఎత్తులో సమయం మించిపోయాడు. దీంతో భారత గ్రాండ్‌మాస్టర్ విజయం అందుకున్నాడు.

అండర్-19 మహిళల ముక్కోణపు టి20
భారత్ ఎ, బి జట్లు ఖరారు

ఢిల్లీ: భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) అధ్వర్యంలో జరిగే అండర్-19 మహిళల ముక్కోణపు టీ20 సిరీస్‌లో పాల్గొనే భారత్ ఎ, బి జట్లు ఖరారయ్యాయి. దక్షిణాఫ్రికాతో పాటు, భారత్ ఎ, బి జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇక ఈ టోర్నీ డిసెంబరు 3 నుండి 12వ తేదీ వరకూ జరుగుతాయి. కాగా హైదరాబాద్‌కి చెందిన గొంగడి త్రిష భారత్ ఎ మహళల జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. ఈ మేరకు వీటి వివరాలను బిసిసిఐ ప్రకటించింది. త్రిషతో పాటు, హైదరాబాద్‌కే చెందిన గగులత్ కావ్యశ్రీకి భారత్ ఎ జట్టులో, కేసరి ధృతికి భారత్ బి జట్టులో చోటు లభించింది. అంధ్ర బౌలర్ షబ్నమ్‌ను భారత్ ఎ జట్టులోకి తీసుకున్నారు. 18 ఏళ్ల త్రిష గత ఏడాది జరిగిన అండర్-19 ప్రపంచ టీ20 టర్నీలో విజేతగా నిలిచిన భాతర జట్టులో సభ్యురాలిగా ఉంది. కాగా భారత్ ఎ జట్టులో సనిక చాల్కె (కెప్టెన్), గొంగడి త్రిష (వైస్ కెప్టెన్), గగులోత్ కావ్యశ్రీ, భవిక అహిరె, జోషిత, హర్లీ గాలా, సత్రీ మండల్, సిద్ధి శర్మ, సోనమ్ యాదవ్, గాయత్రి సుర్వసె, ఛాందినీ శర్మ, హ్యాపీ కుమారి, షమ్నమ్, బిదిషా డే, ప్రాప్తి రావల్ ఉన్నారు. అలాగే భారత్ బి జట్టులో నికీ ప్రసాద్ (కెప్టెన్), కమలిని (వైస్ కెప్టెన్), మహంతి శ్రీ, ఇషావరి అవసారె, మిధిలా వినోద్, అయుషి శుక్లా, కేసరి ధృతి, వరుణిక సిసోడియా, వైష్ణవి శర్మ, పార్శని చోప్రా, నందన, అనాది తాగ్డె, ఆనందిత, సుప్రియా అరెల, భారతి ఉపాధ్యాయ్ ఉన్నారు.

టీమ్స్‌కు కొత్త కెప్టెన్లు

ఫ్రాంచైజీల కసరత్తు.. ఐపిఎల్ టైటిల్ వేటపై దృష్టి

ఢిల్లీ: ఐపీఎల్-2025 సీజన్‌లో చాలా మార్పులు జరగబోతున్నాయి. ప్రధానంగా జట్లకు కీలకమైన కొత్త కెప్టెన్లు కూడా వస్తున్నారు. కొన్ని ఫ్రాంచైజీలకు పాత కెప్టెన్లు కొనసాగనుండగా, మెజార్టీ జట్లుకు కొత్త కెప్టెన్లు కూడా కనిపించనున్నారు. ఈ కెప్టెన్లే వచ్చే ఐపీఎల్‌లో తమ జట్లకు నాయత్వ బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, టైటిల్‌ను కైవసం చేసుకునే పట్టుదలతో ఉన్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌ను గత ఏడాది రుతురాజ్ గైక్వాడ్ నడిపించాడు. ఈసారి అతడిని రూ.18 కోట్ల కు రిటైన్ చేసుకుంది. అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. ముంబాయి ఇండియన్స్ రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాను గత ఐపీఎల్ సీజన్ కోసం ముంబాయి కెప్టెన్‌ను చేసింది.

ఆ ఎడిషన్‌లో ముంబాయి ప్రదర్శన ఘోరంగా ఉంది. దీంతో అతడిని తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే గత ఏడాది సన్ రైజర్స్ హైదరాబాద్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ పాట్ కమిన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉండే జట్టుకు ఊపిరి పోశాడు. అతడిని రిటైన్ చేసుకున్న హైదరాబాద్ సారధిగా కొనసాగిస్తోంది. ఇక రాజస్థాన్‌కు కెప్టెన్సీ సమస్యే లేదు. గత కొన్ని సీజన్లుగా ఆ జట్టును నడిపిస్తున్న సంజు శాంసన్‌కే సారధ్యం అప్పగించింది. గత ఏడాది శుభ్‌మన్ గిల్ సారధిగా నియమించిన గుజరాత్ టైటాన్స్ అయితే అతడు మెరుగైన ప్రదర్శన చేయ లేదు. కానీ గిల్‌పై నమ్మకంతో మరోసారి సారధ్య బాధ్యతలను అప్పగించింది. ఏదైనా చివరి నిముషంలో మార్పు ఉంటేనే తప్ప గిల్‌కు కెప్టెన్సీ ఖాయం. ఇక ఫాఫ్ డుప్లెసిస్‌ను వదిలేసిని బెంగుళూరుకు కెప్టెన్సీ సమస్య ఎదురైంది. ఆ జట్టు అట్టిపెట్టుకున్న, వేలంలో ఇప్పటి వరకూ దక్కించుకున్న క్రికెటర్లలో సారధి స్థాయి విరాట్ కోహ్లీకే ఉంది. దీంతో కోహ్లీకి కెప్టెన్సీని అప్పగిస్తారని ప్రచారం. కాగా బెంగుళూరు కంటే కోల్‌కత్తా నైట్ రైడర్స్ పరిస్థితి విభిన్నం. గత సీజన్‌లో విజేతగా నిలిపిన శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కత్తా వదిలిపెట్టడమే కాకుండా, వేలంలోనూ తీసుకోలేదు. రిషబ్ పంత్ లేదా కేఎల్ రాహుల్‌ను తీసుకుంటారని ఊహిస్తే అలానూ దక్కించుకోలేదు. అనూహ్యంగా యువ క్రికెటర్ వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లతో సొంతం చేసుకుంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ నుండి బయటకు వచ్చేసిన కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు దక్కించుకుంది. అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇతనితో పాటు సారధ్య రేసులో అక్షర్ పటేల్ కూడా ఉన్నాడు. ఇతడిని ఢిల్లీ రూ.16.50 కోట్లకు రిటైన్ చేసుకుంది. గత సీజనులో అత్యంత వివాదాస్పదమైన ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్. కెప్టెన్, మేనేజ్‌మెంట్ మధ్య సంభాషణే దీనికి కారణం. దీంతో కేఎల్ రాహుల్ బయటికి వెళ్లిపోయాడు. వేలంలో రిషభ్ పంత్‌ను రూ.27 కోట్లు వెచ్చించి మరీ సొంతం చేసుకుంది. సారధ్య అనుభం కలిగిన అతడికే ఈసారి జుట్టు పగ్గాలు అప్పగిండం ఖాయంగానే ఉంది. కాగా దాదాపు జట్టు మొత్తాన్ని పునర్ నిర్మిస్తుననఏకైక ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్. గత ఐపీఎల్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన శ్రేయస్‌ను రూ.26.75 కోట్లకు దిక్కించుకుంది. దీంతో అతడికే కెప్టెన్సీ అప్పగించడం ఖాయం కానుంది.

ఢిల్లీ: సయ్యద్ మోడీ ఇండర్నేషనల్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో వివిధ విభాగాల్లో భారత్ స్టార్‌లు శుభారంభం చేశారు. ఇందులో భాగంగా స్టార్ పివీ సింధు ఫైనల్‌కు చేరింది. మహిళల సింగిల్‌న తొలి రౌండ్‌లో టాప్ సీడ్ సింధు 21-17, 21-15తో భారత్ రైజింగ్ స్టార్ అన్‌మోల్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. భారత్‌కే చెందిన వలిశెట్టి వ్రేయాన్సి, మాళవిక బన్సోద్, రక్షిత శ్రీ, అనుపమ ఉపాధ్యాయ్, తస్నిమ్ మీర్, ఉన్నత హుడా, దేవిక సిహాగ్, ఐరా శర్మ కూడా తొలి రౌండ్‌లో గెలిచి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ క్రీడాకారులు, టాప్ సీడ్ లక్ష్యసేన్, రెండో సీడ్ ప్రియాన్షు రజావత్ క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 21-12, 21-12 తో మలేషియాకు చెందిన అదిల్‌పై, ప్రయాన్షు 21-13, 21-12తో కార్తికేయపైన గెలిచారు. భారత్‌కే చెందిన మైస్నం మెరాబా, కిరణ్ జార్జి, అయుశ్ శెట్టి, రిత్విక్ కూడా తొలి రౌండ్‌లో తమ ప్రత్యర్థులపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు.

శ్రీలంక, దక్షిణాఫ్రికా మ్యాచ్‌కు వర్షం అడ్డంకి

ఢిల్లీ: శ్రీలంక, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. తొలి రోజు ఆటలోకేవలం 20.4ఓవర్లు మాత్రమే సాధ్య పడ్డాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా టాస్ ఓడి శ్రీలంక అహ్వానంమేరకు తొలుతబ్యాటింగ్‌కు దిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి దక్షినాఫ్రికా స్కోరు4 వికెట్లు నష్టానికి 80 పరుగులుగా ఉంది. ఎయిడెన్ మార్క్రమ్ 9 పరుగులు, టోనీ డి జోర్జి 4 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 16 పరుగు లు, డేవిడ్ బెడింగ్హమ్ 4 పరుగులతో ఔట్ కాగా, బెంబా బవుమా 28 పరుగులు, కైల్ వెర్రిన్ 9 పరులతో క్రీజులో ఉన్నారు. లంక బౌలర్లలో లహీరు కుమార 2 వికెట్లు పడగొట్టగా, అశిత ఫెర్నాండో, విశ్వ పెర్నాండో తలో వికెట్ తీశారు. కాగా రెండు మ్యాచల టెస్టు సిరీస్ కోసం శ్రీలంక దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇరు జట్లకు ఈ సిరీస్ చాలా కీలకంగా ఉంది.. ఈ సిరీస్‌లో గెలిస్తేనే జట్టుకు వరల్డ్ టెస్టు ఛాంపయన్‌షిప్ ఫైనల్స్‌కు చేరే అవకాశాలు మెరుగవుతాయి. ఈ సిరీస్‌కు ముందు లంక స్వదేశంలో న్యూజిలాండ్‌ను టెస్టు, వన్డే సిరీస్‌లల్లో ఓడించింది.

హైదరాబాద్‌కు రెండో పరాజయం
రాజస్థాన్ చేతిలో 24 పరుగుల తేడాతో ఓటమి

ఢిల్లీ: బ్యాటర్ల వైఫల్యంతో దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు వరుసగా రెండో పరాజయం మూదగట్టుకుంది. గ్రూప్ ఎలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 24 పరుగుల తేడాతో రాజస్థాన్ చేతిలో ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణిత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. కార్తీక్ శర్మ 27 బంతుల్లో 58 పరుగులు, 4 ఫోర్లు, 5 సిక్సర్లు చేసి మెరుపు అర్ధ శతకంతో ఆకట్టుకోగా, దీపక్ హుడా 46 పరుగులు,3ఫోర్లు,3 సికర్లతో ధాటిగా ఆడాడు. ఈ ఇద్దరూ 3వ వికెట్‌కు 97 పరుగులు జోడించడంతో రాజస్థాన్ జట్టు మంచ స్కోరు చేయగలిగింది. హైదరాబద్ బౌలర్లలో రవితేజ 2 వికెట్లు, అనికేత్‌రెడ్డి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య చేధనలో హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి,163 పరుగులకే పరిమితమైంది. ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక హాఫ్‌సెంచరీతో విజృంభించిన హైదరాబాద్ కెప్టెన్ తిలక్ వర్మ ఈసారి 13 పరుగులు మాత్రే చేసి విఫలం కాగా,తన్మయ్ అగర్వాల్33 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లు, తనయ్ త్యాగరాజన్ 32 పరుగులు, 3 ఫోర్లతో నటౌట్‌గా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. రాజస్థాన్ బలర్లలో మానవ్ సుతార్ 2 వికెట్లు, నికేత్ 2 వికెట్లు దక్కించుకున్నారు. తాజా టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒక విజయం, 2 పరాజయాలు ఖాతాలో వేసుకున్న హైదరాబాద్ జట్టు 4 పాయింట్లతో 5వ స్థానంల ఉంది.

భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, నవంబరు 28: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఐటీ స్టాక్‌లో అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ అనుసరించనున్న విధానాలు, వాణిజ్య యుద్ధ భయాలు రేపుతుండగా, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోటపై నెలకొన్న అనిశ్చితి మార్కెట్ పతనానికి కారణమైంది. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 24 వేల పాయింట్ల దిగువకు చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ 2 లక్షల కోట్ల మేర క్షీ ణించి రూ.443 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80281,64 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ట్రేడయిన సూచి, ఇంట్రాడేలో భారీ నష్టాల్లో జారుకుంది. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 78,918.92 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1190.34 పాయింట్ల నష్టంతో 79,043,74 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 360.75 పాయింట్ల నష్టంతో 23,914.15 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీ ణించి 84.49గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క ఎస్బీఐ మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఆదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.



అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్ల స్థాయి షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 స్థాయి వద్ద కొనసాగగా, బంగారం ఔన్స్ 2645 డాలర్లవద్ద ట్రేడయింది. అమెరికాలో అక్టోబర్ నెల ఖర్చుకు సంబంధించి విడుదలైన ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై ఆందోళన. మార్కెట్ అంచనాలు 0.3 శాతంగా ఉండగా, 0.4 శాతంగా నమోదు కావడంతో వడ్డీ రేట్ల కోత

హెల్త్ ఇన్సూరెన్స్‌లోకి ఎల్ఐసి!

ముంబై, నవంబరు 28: ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్ఐసి ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో 50శాతం వాటా కొనుగోలుకు చర్చలు జరుపుతుంది. తద్వారా ప్రస్తుతం జీవితబీమాకే పరిమితమైన ఎల్ఐసి, తన పోర్ట్‌ఫోలియోను విస్తరించడంలో ఈ కొనుగోలు సాయపడుతుంది. మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ అనేది మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్‌కు చెందిన జాయింట్ వెంచర్, ఇందులో మణిపాల్ గ్రూపునకు 51శాతం, సిగ్నాకు 49శాతం చొప్పున వాటా ఉంది. ఈ జెవిలో 50శాతం వాటా కొనుగోలుకు ఎల్ఐసి చర్చలు జరుపుతోంది. ఆ మేరకు ఆ రెండు సంస్థలు సమానంగా తమ వాటాను తగ్గించుకోనున్నాయి. ప్రస్తుతం ఈ చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఒక కథనంలో పేర్కొంది. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించాలనుకుంటున్న విషయాన్ని ఎల్ఐసి చైర్మన్ సిద్ధార్థ్ మొహంతి ఎప్పుడో బయటపెట్టారు. ఇందుకోసం ఇప్పటికే ఈ రంగంలో సేవలందిస్తున్న కంపెనీలో వాటాలు కొనుగోలు మార్గాన్ని అనుసరించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన గ్రౌండ్ వర్క్ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మణిపాల్ సిగ్నాలో వాటా కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. రూ.4వేల కోట్ల విలువ వద్ద ఎల్ఐసి రూ.1750 నుంచి రూ.2వేల కోట్లు ఇందులో పెట్టుబడి పెట్టే అవకాశముంది.

అప్పుల్లో టెలికం కంపెనీలు

ముంబై, నవంబరు 28: 2024 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని నాలుగు ప్రధాన టెలికం ఆపరేటర్ల మొత్తం అప్పు రూ.4,09,905 కోట్లుగా ఉంది. ఈ విషయాన్ని లోక్‌సభలో సమాచార ప్రసారాల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ వెల్లడించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్ఎన్ఎల్ అప్పు, ఇతర ఆపరేటర్లతో పోలిస్తే తక్కువని తెలుస్తోంది. మార్చి 31 నాటికి వొడాఫోన్ ఐడియా రూ.2.07 లక్షల కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.1.25 లక్షల కోట్లు, జియో రూ.52,740 కోట్ల రుణాలుగా తీసుకున్నట్లు తెలిసింది. బిఎస్ఎన్ఎల్ అప్పు రూ.40,400 కోట్లు. అయితే కేంద్ర ప్రభుత్వం పలు మార్లు ప్రకటించిన పునరుద్ధరణ ప్యాకేజీతో సంస్థ లోన్ రూ.28,092 కోట్లకు తగ్గిందని పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. అంతేకాకుండా రూ.89వేల కోట్లతో బిఎస్ఎన్ఎల్‌కు 4జి/5జి స్పెక్ట్రమ్ కేటాయింపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు.

రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్ల ర్యాలీ

ముంబై, నవంబరు 28: అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ తాజాగా కంపెనీ అనుబంధ సంస్థ జెఆర్ టోల్ రోడ్ ప్రైవేట్ లిమిటెడ్ (జెఆర్‌టి ఆర్) రూ.271.18 కోట్ల రుణాలను తిరిగి చెల్లించడానికి ఎస్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. దీనికింద రుణాన్ని తిరిగి చెల్లించటానికి మార్గం సుగమం అయ్యింది. ఈ ఒప్పందం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రుణ విముక్తులను చేయనుందని వెల్లడైంది. ఎందుకంటే ఈ రుణాల వ్యవహారంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా కార్పొరేట్ గ్యారెంటర్‌గా ఉంది. అలాగే ఇకపై రిలయన్స్ ఇన్‌ఫ్రా రుణానికి గ్యారెంటర్‌గా బాధ్యత వహించదు. రుణాల చెల్లింపు ప్రకటన రావటంతో బుధవారం ఇంట్రాడేలో కంపెనీ షేర్లపై బుల్స్ కన్నుపడింది. దీంతో స్టాక్‌పై బెట్టింగ్ వేసేందుకు ఇన్వెస్టర్లు ముందుకు రావటంతో స్వల్పలాభాల్లో ముగింపును చూసింది. అయితే గురువారం ఇంట్రాడేలో ఎన్ఎస్ఈలో ఒక్కో షేరు ధర రూ.274.30 వద్ద కొనసాగింది. అలాగే ప్రస్తుత కంపెనీ తన కొత్త ప్రాజెక్టులను సైతం ప్రకటించింది. మహారాష్ట్రలోని రత్నగిరిలో పేలుడు పదార్థాలు, మందు గుండు సామగ్రి, చిన్న ఆయుధాల తయారీ కోసం అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సదుపాయాన్ని నెలకొల్ప డానికి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తన ప్రణాళికను ప్రకటించింది. అనుబంధ సంస్థ రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ వాటాడ్ ఇండస్ట్రియల్ ఏరియా లోని 1000 ఎకరాల ధీరూభాయ్ అంబానీ డిఫెన్స్ సిటీ(డిఎడిసి)లో భాగంగా కొనసాగుతోంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే, నికర అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 67 శాతం పెరిగి రూ.359.7 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే క్రమంలో నికర లాభం సైతం 100 శాతానికి పైగా పెరిగి రూ.69.8 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.10,000 కోట్లకు పైగా ఉంది. కంపెనీలో ప్రమోటర్ల వాటా 16.5 శాతం వద్ద ఉండగా, ఎఫ్ఐఐలు 8.38 శాతం, డీఐఐలు 1.40 శాతం, ప్రభుత్వం 0.02 శాతం హోల్డ్ చేస్తున్నారు. అయితే అత్యధిక వాటాను పబ్లిక్ వద్ద అత్యధికంగా 73.70 శాతం వద్ద కొనసాగుతోంది.

హైదరాబాద్ నుంచి విస్తారా విమానాలు!

ముంబై, నవంబరు 28: ఎయిర్ ఇండియాలో విలీనమైనప్పటికీ, విస్తారా ఎయిర్‌వేస్‌కు చెందిన ఏ320 విమానాల సేవలు కొనసాగుతున్నాయి. వీటిని దేశంలోని ఐదు కీలకమైన మెట్రో టు మెట్రో రూట్లలో నడపనున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ముంబైకి ఈ విమానాలు నడుస్తాయి. ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-బెంగళూరు, ఢిల్లీ-హైదరాబాద్, ముంబై-బెంగళూరు, ముంబై-హైదరాబాద్ మార్గాల్లో ఏ320 విమానాల సేవలు ఉంటాయని, బిజినెస్, ప్రీమియం ఎకానమీ, ఎకానమీ క్లాస్‌ల లో ప్రయాణం చేయొచ్చని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో వివరించింది. ఈ విమాన సర్వీసులు ఏ12 కోడ్‌తో ప్రారంభమవుతాయని, టిక్కెట్ల బుకింగ్ సమయంలో గమనించాలని సూచించింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియాలో విస్తారా విలీన ప్రక్రియ ఈ నెల ప్రారంభంలోనే పూర్తయింది. ప్రస్తుతం ఎయిర్ ఇండియాలో 208 విమానాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 67 వైడ్ బాడీ విమానాలు ఉన్నాయి.

వాణిజ్యం

హ్యుండాయ్, మహీంద్రా సహా
8 కంపెనీలకు ఝలక్!

ముంబై, నవంబరు 28: ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థలు హ్యుండాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా సహా 8 కంపెనీలకు కేంద్రం గట్టి షాకివ్వనున్నట్లు తెలిసింది. వీటిపై దాదాపు రూ.7,300 కోట్ల పెనాల్టీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలకు చెందిన వాహనాల్లో ఉద్గారాల స్థాయి ఎక్కువగా ఉండడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఈ మేరకు ఒక నివేదిక వెల్లడించింది. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ ఎఫిషియెన్సీ విభాగం 2022-23 ఆర్థిక సంవత్సరం ఆరంభంలో కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్య నిబంధనలు కఠినతరం చేసింది. దానిప్రకారం, కార్ల కంపెనీలు తాము విక్రయించే అన్ని యూనిట్లలో 100 కిలోమీటర్లకు ఇంధన వినియోగం 4.78 లీటర్లకు మించకూడదు. అలాగే కర్బన ఉద్గారాలు కిలోమీటరుకు 113 గ్రాముల కంటే ఎక్కువ

ఉండకూడదు. అయితే ఆ ఆర్థిక సంవత్సరంలో 8 ఆటోమొబైల్ కంపెనీలు సిఎఎఫ్ఇ నిబంధనలను ఉల్లంఘించినట్లు కేంద్రం గుర్తించింది. ఆ కంపెనీల కార్లలో ఉద్గారాల స్థాయి పరిమితిని మించి ఉండడంతో వాటికి పెనాల్టీ విధించాలని భావిస్తున్నట్లు కూడా తెలిపింది. ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఆ ఎనిమితి సంస్థలకు రూ.7,290.8 కోట్ల మేర జరిమానా పడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందులో అత్యధికంగా హ్యుండాయ్‌కి రూ.2,837.8 కోట్లు, ఆ తర్వాత మహీంద్రాకు రూ.1,788.4 కోట్లు, కియాకు రూ.1,346.2 కోట్లు పెనాల్టీ విధించనున్నట్లు తెలిసింది. హోండా రూ.457.7 కోట్లు, రెనాల్ట్‌కు రూ.438.3 కోట్లు, స్కోడాకు రూ.2,48.3 కోట్లు, నిస్సాన్‌కు రూ.172.3 కోట్లు, ఫోర్డ్స్ మోటార్‌కు రూ.1.8కోట్ల జరిమానా పడే అవకాశం ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.